జర్నలిస్టులు కావలెను
ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా
ఉన్నత ఆశయాలతో ముందుకు సాగుతున్న
గౌతమ్ టీవి ఛానల్‌లో పనిచేయుటకు
రిపోర్టర్స్ & జిల్లా ఇన్‌చార్జిలు కావలెను.
జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను.
Ph : 9849440951, 9848929186

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

www.gauthamnews.com | Email ID: gauthamnews@gmail.com | ఎడిటర్ : భీముడు నాయక్ | ఆదివారం, మార్చి 03 2024

# ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం

**సొంత జాగా ఉంటే ఐదులక్షలు**
**జాగా లేనివారికి భూమితో పాటు ఐదులక్షలు**
**పథకం అమలుకు సిఎం రేవంత్ కసరత్తు**
**విధివిధానాలు రూపొందించాలని ఆదేశాలు**
**11న పథకం ప్రారంభించేలా ఏర్పాట్లు**



**హైదరాబాద్,మార్చి2:** ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

# టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

**పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు అవార్డులు**
**హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్**




**హైదరాబాద్,మార్చి2:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైనసేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిం చేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూదిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం.

## మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

**మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**

**మంథని,మార్చి2:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కాకముందే.. ఆరు గ్యారంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హామీల అమలు భారాస నేతలకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 'గృహ జ్యోతి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చుక్కనీరు రాలేదన్నారు.

### లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

# 195మందితో జాబితా విడుదల

**వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా**
**దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్**
**గుణ నుంచి జ్యోతిరాదిత్య..పోరుబందర్ నుంచి మన్సూఖ్**
**జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణవాసులు**



**న్యూఢిల్లీ,మార్చి2:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రఘుర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు.

### యాదాద్రి కాదు..

# యాదగిరిగుట్టనే

**పాతపేరునే కొనసాగిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి**
**త్వరలోనే జీవో విడుదల చేస్తామని వెల్లడి**



**హైదరాబాద్,మార్చి2:** యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబడు తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. ఆయన శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?. కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు.

# నిమిషం.. సడలింపు

**ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి**
**ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం**

**హైదరాబాద్,మార్చి2:** ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపింది. దీంతో ఇప్పటి విద్యార్థులు చాలాఇబ్బందులు పడుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు కూడా రాయకుండానే వెనుదిరిగారు. ఆదిలాబాద్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్పందించిన ప్రభుత్వం నిమిషం ఆలస్యాన్ని ఎత్తివేసింది. అంతేకాదు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా. .అనుమతించాలని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. దీంతో ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించాలని ఇంటర్ విద్యాబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

**పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**




**హైదరాబాద్,మార్చి2:** అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖపై అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# దరిగడ్డ కారు ఖాళీ అవుతుందా?

**- ఎంపీ రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు - సొంత పార్టీలోనే అసమ్మతి**

**తాండూర్ (మార్చి 02):** తాండూర్ నియోజకవర్గంలో పెద్దేముల్ మండల పరిధిలో దరిగడ్డ ప్రాంతం ప్రతి ఎన్నికల్లో ప్రత్యేకంగా నిలుస్తుంది... 2018 లో కాంగ్రెస్ కి లీడ్ ఇచ్చిన దరిగడ్డ 2023 శాసన సభ ఎన్నికల్లో బి. ఆర్. ఎస్ కు లీడ్ ఇచ్చింది. అయితే వెంటనే లోకసభ ఎన్నికల్లో ఏకంగా సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కి వ్యతిరేకంగా సొంత పార్టీ నాయకులే పోస్టులు పెడుతున్నారు. కొంతమంది కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత రెడ్డి తో టచ్ లోకి వెళ్ళిపోయారు. కందనెల్లి తాండ నుంచి బాయిమిది తాండ మీదుగా ఓమ్లా నాయక్ తాండ వరకు సీనియర్ లీడర్లు సునీత రెడ్డితో చేతులు కలుపుకున్నట్లు తెలుస్తుంది... ముఖ్యంగా గిరిజన విభాగం అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతి గిరిజన తండల్లో బి. ఆర్. ఎస్ లీడ్ తెచ్చిన అట్టి వ్యక్తే కాంగ్రెస్ లోకి వెళుతున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే వలసలా లిస్ట్ పెరిగినట్లు సమాచారం... గిరిజన మాజీ సర్పంచ్ లు కూడ పార్టీ మారుతారని సమాచారం. ఏదేమైనా గిరిజన విభాగం చెజారడం బి ఆర్ ఎస్ కు చేదు విషయం అని తెలుస్తుంది.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గృహిణి....!!



**మహబూబాబాద్ బ్యూరో (గౌతమ్ న్యూస్) మార్చి, 02 :** సీరోల్ : స్థానిక సీరోల్ గ్రామానికి చెందిన తగరం మమత గురుకుల బోర్డు ఇటీవల ఫలితాలు విడుదల చెయ్యగా అందులో గురుకుల టీజీటీ ఉపాధ్యాయ ఉద్యోగానికి తను ఎంపిక అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మా జ్యోతి భా పూలే,సావిత్రి బాయి పూలే,ఛత్రపతి సాహుమహారాజ్, బి .ఆర్. అంబేద్కర్ మహనీయులు విలువైన త్యాగాలు ,పోరాటాల ద్వారా అందించిన ఫలాలు సహకారంతో తను కష్టపడి చదివి , పట్టుదల, కృషి, కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. తను ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు పలువురు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తనను ప్రశాంశిస్తూ సంతోశాన్ని వ్యక్తం చేశారు.

# జెండాల తండాలో 5 లక్షల రు"తో సోలార్ లైట్లు పంపిణీ



**మరిపెడ గౌతమ్ న్యూస్ ప్రతినిధి:-మార్చి 02:** మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు,డోర్నకల్ నియోజకవర్గ ఆడపడుచు శ్రీమతి మాళోత్ కవితక్క తన డెవలప్మెంట్ నిధుల నుండి డియస్ఆర్ జండాల తండ గ్రామ పంచాయతీకి సుమారు 5 లక్షల రూపాయలతో మూడు సోలార్ లైట్లు కేటాయించి,వాటికి ఇన్స్టాల్ చేయించినందుకు వారికి గ్రామపంచాయతీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటూ మరియు సహకరించిన మన ప్రియతమ నేత డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డియస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావుకి మరియు పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని గ్రామస్తులు, పార్టీ నాయకులు8 తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యే



**పాలకుర్తి గౌతమ్ న్యూస్ ప్రతినిధి:-మార్చి 02**
జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండల%శీ% నందు సేవాలాల్ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ ,పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు గుండ గాని వేణు మరియు కాంగ్రెస్ నాయకులు యువ నాయకులు పార్టీ అభిమానులు వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శిగా మందుల మహేష్ నియామకం



**నర్సింహులపేట న్యూస్ ప్రతినిధి:-మర్చి 02** బహుజన్ సమాజ్ పార్టీ నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన మందుల మహేష్ ను నియమించినట్లు బిఎస్పీ నర్సింహులపేట మండల అధ్యక్షులు బానోత్ రాజేందర్ నాయక్ తెలిపారు. మండల నిర్మాణంలో భాగంగా చురుకైన వారిని వివిధ పదవుల్లో నియమిస్తున్నట్లు అన్నారు.ఈసందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి మందుల మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతొ మండల ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన బిఎస్పీ మండల, అసెంబ్లీ, జిల్లా నాయకులకు మండల నిర్మాణ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరిని కలుపుకొని ఆరెస్పి బాటలో అడుగులేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# బిఎస్పీ మండల ఉపాధ్యక్షులుగా మల్లెపాక అనిల్ నియామకం



**చిన్నగూడూరు న్యూస్ ప్రతినిధి :-మర్చి 02**
చిన్నగూడూరు:- బహుజన్ సమాజ్ పార్టీ చిన్నగూడూరు మండల ఉపాధ్యక్షులుగా గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక అనిల్ ను నియమించినట్లు బిఎస్పీ చిన్నగూడూరు మండల అధ్యక్షులు దెంకెల నవీన్ గౌడ్ తెలిపారు. మండల నిర్మాణంలొ భాగంగా చురుకైన వారిని వివిధ పదవుల్లో నియమిస్తున్నట్లు అన్నారు.ఈసందర్భంగా నూతన మండల ఉపాధ్యక్షులు మల్లెపాక అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతొ మండల ఉపాధ్యక్షులుగా నియామకానికి సహకరించిన బిఎస్పీ మండల, అసెంబ్లీ, జిల్లా నాయకులకు మండల నిర్మాణ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరిని కలుపుకొని ఆరెస్పి బాటలో అడుగులేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# ఎండాకాలం సెలవులు వెంటనే ప్రకటించాలి :సిఐటియు

**ఇల్లందు (గౌతమ్ న్యూస్) మార్చి 2:** అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఎండాకాలంలో సెలవులు ప్రకటించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లందు సిడీపీఓ ఆఫీసు ఎదుట అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీ డి పీ ఓ లక్ష్మీ ప్రసన్న కి సమర్పించారు.
ఈ ధర్నా కార్యక్రమం ఈసం వెంకటమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు, హెల్పర్లకు, పిల్లలకు అందరికీ వేసవి కాలంలో సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాల్సిన పాత బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు దాహార్తి తీర్చేలా నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న స్టేషనరి బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లో స్థానిక సమస్యలు అన్ని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి,అధ్యక్షులు,కోశాధికారి కళ్లేపల్లి మరియా, షేక్ ఫాతిమా, సీ హెచ్ రాంబాయి,లు మాట్లాడారు. ఈ ధధర్నా లోయూనియన్ నాయకులు ఆలేటి సంధ్య ,చాపల కుమారీ,సుజాత, అరుణ,వెంకటమ్మ,శ్రీలత, రాంబాయి, సుభద్ర,సరిత, రాధ,రాజేశ్వరి, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో గ్రూప్ తగాదాలు వద్దు!!

**ఇతర పార్టీల నాయకుల చేరికపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు!!**




**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 3**వనపర్తి నియోజకవర్గం లో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గా ప్రకటించిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి శుభాకాంక్షలు తెలిపారు, శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి చందర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందరు , నాయకులు లక్కాకుల సతీష , వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల కాలం పాటు అధికారంలో లేకపోయినప్పటికీ ఒక్క కార్యకర్త కూడా చెక్కుచెదరకుండా టిఆర్ఎస్ పార్టీ బెదిరింపులు దాడులు తప్పుడు కేసులకు భయపడకుండా పార్టీలో పనిచేస్తూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు జిల్లెల్ల చిన్నారెడ్డి గుర్తు పెట్టుకొని వనపర్తి నియోజకవర్గం లో గ్రూప్ రాజకీయాలు చేయకుండా అందరూ కలిసికట్టుగా పని చేసే విధంగా కృషి చేయాలని కోరారు, కాంగ్రెస్ పార్టీలో ఎంతో పేరు ప్రతిష్టలు పొందిన సీనియర్ నాయకుడిగా విలువలతో కూడిన మచ్చలేని నాయకునిగా పేరు తెచ్చుకున్న జి చిన్నారెడ్డి ఇటీవల వనపర్తి నియోజకవర్గం లో వర్గ రాజకీయాలు చేయడం ఇతర పార్టీల నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చిన్నారెడ్డి చేర్చుకోవడం ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారని వారు ఆవేదన చేశారు, ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ చిన్నారెడ్డి ఐక్యమత్యంగా కలుపుకొని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను భంగం కలగకుండా వనపర్తి నియోజకవర్గం లో రాబోయే 25 సంవత్సరాల వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలంటే వనపర్తి లోనే కాక రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఎక్కడ కూడా వర్గ పోరు వర్గ విభేదాలు కాంగ్రెస్ పార్టీలో లేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ముఖ్యంగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత కొన్ని సంవత్సరాల పాటు పార్టీని నమ్ముకున్న నాయకులు అయోమయంలో పడిపోతున్నారని ఇప్పటికైనా చిన్నారెడ్డి గమనించి వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు రాకుండా ఇతర పార్టీల నాయకులకు అవకాశం ఇవ్వకుండా స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డితో కలిసి అభివృద్ధికి సహకరించాలని కోరారు,చిన్నారెడ్డి ఒంటెద్దు పొగడ మానుకోవాలని సూచించారు ,కాంగ్రెస్ పార్టీలో ఒక పెద్ద మనిషిగా అనుభవం కలిగిన వ్యక్తిగా పేరు ఉన్న జి చిన్నారెడ్డి తన విలువలకు తిలోదకాలు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీలో అందరిని ఒక తాటిపైకి తీసుకురావాల్సిన బాధ్యతగల వ్యక్తిగా కుటుంబ సభ్యునిగా ఇంటి యజమానిగా చిన్నారెడ్డి బాధ్యతలు తీసుకోవాలని కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చిన సంగతి ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని ఇతర పార్టీల నాయకులకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా ఇతర పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల దృష్టికి తీసుకుపోతామని అన్నారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి, నారాయణ, యాదగిరి, బండారు రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, జయానందం, చంద్రయ్య, తిరుపతయ్య, మన్నెంకొండ, శ్రీనివాసులు, కిరణ్ శశాంక్ సాగర్, సురేష్, మధు గౌడ్, వినోద్ వీరపోగు శ్రీను, ఏమిటి రఫీ, జహంగీర్, పజిల్, ఆరిఫ్, ఇమ్రాన్, లతీఫ్, అస్లాం, రఘు తదితరులు పాల్గొన్నారు,

# మేనిఫెస్టో లో ఇచ్చిన ప్రతీ హామీని పక్కాగా అమలు చేస్తాం ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి (గౌతమ్ న్యూస్) మార్చి 02:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన ఆరు పథకాల్లో భాగంగా నేడు టేకులపల్లి మండలం, కుంటల్ల గ్రామ పంచాయతీలో విద్యుత్ శాఖా వారు ఏర్పాటు చేసిన గృహజ్యోతి పథకం ప్రారంభోస్తవానికి నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా గృహ జ్యోతి పథకం కింద మంజూరు చేసిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని,ఇప్పటికే అమలులో ఉన్నటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రాష్ట్రంలో గల వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవం సులభంగా మారిందని, తద్వారా దేవాదాయ ధర్మాదాయ శాఖకు గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ ఆదాయం పెరిగిందని,నిరుపేదలకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలుతో పేద మధ్య తరగతి కుటుంబాల్లో చిరునవ్వు కనిపిస్తుందని,గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలో గల ప్రతీ కుటుంభానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అధించడంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి .ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పెద్ద యెత్తున పాలాభిషేకాలు చేసి కృత జ్ఞతలు తెలియజేయడం సంతోషంగా ఉందని,మిగిలిన పథకాల్ని కూడా అతి త్వరలో నెరవేరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏడీ ప్రభాకర్ రావు, ఏఈలు హట్కర్ దేవా, బుజ్జి, కన్నయ్య, సబ్ ఇంజనీర్ ప్రసాద్, లైన్మెన్లు మీటర్ రీడర్లు రాము. శివాజీ, అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్,మోకాళ్ళ పోషాలు,ఈది గణేష్, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, మధు రెడ్డి, మూడు సంజయ్, హరి, సర్దార్, రవి, అర్జున్ రావు, పూర్ణచంద్రరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తానంచర్ల గ్రామలో ప్రజల సౌకర్యార్థం సోలార్ లైట్లు మంజూరు చేసిన మానుకోట ఎంపీ మాలోత్ కవితకి ధన్యవాదాలు తానంచర్లమాజీ సర్పంచ్ దిగజర్ల శ్వేతా ముఖేష్



**మరిపెడ గౌతమ్ న్యూస్ ప్రతినిధి:-మార్చి 02** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తానంచర్ల గ్రామలో ప్రజల సౌకర్యార్థం సోలార్ లైట్లు మంజూరు చేసిన మానుకోట ఎంపీ మాలోత్ కవితకి ధన్యవాదాలు. తానంచర్ల ప్రజానీకం కోసం అహర్నిషలు పాటు పడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ కి, రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డికి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావుకి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డికి, మరిపెడ మండల నాయకులకు మా తరపున, తానంచర్ల ప్రజల తరపున కృతజ్ఞతలు పార్టీ అధికారంలో లేకపోయినా.. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు 2 హైమాస్ లైట్లు 6 సోలార్ లైట్లు మంజూరు చేయటం సంతోషమని బీఆర్ఎస్ పాలనతోనే గ్రామాలకు అభివృద్ధి సాధ్యమని మరో మారు నిరూపించారు.

**జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.**



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి2** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు పోలీసులు దాడి చేసి 2 కేసులు నమోదు చేసి, 10 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.2,900/- నగదు, 5



పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేశారు.బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 34 మంది పై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 211 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.46,935/- లు విధించారు.
ప్రజలకు దిశాయాప్పట్ల అవగాహన కల్పించి, 21 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,348 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,828 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 22 కేసులు నమోదు చేసి, 17 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 23 లీటర్ల అక్రమ మద్యం, 32 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 4,500 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు.
ఎస్పీ ఆదేశాలతో
రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష్యం

**- సహాయ నిధి ద్వారా 5 లక్షల చెక్ అందజేసిన డిప్యూటీ సిఎం**



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ దేవరాపల్లి, మార్చి,02.** ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు డబ్బుతో ముడిపడిన సమస్య ఏదైనా పెద్దదే..! ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి ఆఖరి ఆశాదీపం ఏదైనా ఉందంటే...అది ముఖ్యమంత్రి సహాయ నిధేనాని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు.మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్రీ అప్పలనాయుడు సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయాడు.ఎన్ని ప్రయత్నాలు చేసిన ఎటువంటి ఆర్థిక ప్రయోజనం చేకూరలేదు. మంత్రి బూడి ముత్యాలనాయుడు గడప గడపగడపకు కార్యక్రమంలో బాధితుడిని చూసి తానే సమస్యను తెలుసుకుని వెంటనే స్పందించి అతని వైకల్యం పట్ల మంత్రి మానవత్వంతో చలించారు. సదరు వికలాంగుడు విజ్ఞప్తి మేరకు మంత్రి అతనికి ?5 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్ ను స్వయంగా మంత్రి లబ్ధిదారుని గ్రామానికి వెళ్ళి అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, గ్రామస్తులు ఉన్నారు.

# మిర్చి దొంగల ముఠా పట్టివేత



**టేకులపల్లి గౌతమ్ న్యూస్ మార్చి 02:** మండలంలో ఇటీవల జరిగిన పలు ప్రాంతాలలో రైతుల మిర్చి కళ్ళల్లో మిర్చిని చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డ సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఇల్లెందు డిఎస్పి ఎన్. చంద్ర భాను ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి 7:00 సమయంలో తడికలపూడి క్రాస్ రోడ్డు వద్ద స్థానిక ఎస్సై రవూఫ్ వాహన తనిఖీ నిర్వహించగా తడికలపూడి రోడ్డులో మిర్చి లోడ్ ఏసుకుని ఆటో ట్రాలీ వేగంగా టేకులపల్లి వైపు రావడంతో వాహనాన్ని ఆపి వాహన కాగి తాలు మిర్చి లోడు గురించి అడగగా తడబడినారు. వారిని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి విచారించగా కొత్తగూడెం పట్టణం గొల్లగూడెం చెందిన కోట రాంబాబు, మోకాళ్ళ కృష్ణ, దేవన బోయిన శ్రీనివాస్ గా గుర్తించారు. గత కొన్ని రోజులుగా తొమ్మిదో మైలు తండా, కోయగూడెం, తావూరియా తండా లలో రాత్రి కళ్ళలలో ఆరబోసిన మిర్చిని దొంగలించినట్లుగా తెలిపారు . వారి వద్ద 32 బస్తాల మిర్చి, 95 వేల రూపాయల నగదు, ఆటో ట్రాలీ, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు తొమ్మిదో మైల్ తండా వద్ద 20 బస్తాల మిర్చి దొంగలించి ఏన్కూరు మిర్చి మార్కెట్ నందు 1,20,000 అమ్మినారు . కోయగూడెంలో దొంగిలించిన 20వ బస్తాలు, తవుర్యా తండాలో దొంగిలించిన 12 బస్తాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు , నిందితులను రిమాండ్ కి పంపినారు. ఈ కార్యక్రమంలో సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై రవూఫ్, సిబ్బంది నరసింహారావు, భాను, రమణ, వీరయ్య, విద్యాసాగర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల విధులలో భాగస్వామ్యులయ్యేందుకు జిల్లా ఎస్పీ పిలుపుమేరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మాజీ సైనికులను అభినందించిన జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ,ఐపీఎస్



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ , మార్చి2:** సార్వత్రిక ఎన్నికల విధులలో భాగస్వామ్యులయ్యేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 19 మంది మాజీ సైనికులను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందించారు. మీ స్ఫూర్తితో మరింత మంది మాజీ సైనికులు మరియు ఇతర కేంద్ర పోలీస్ దళాల్లో పనిచేసి రిటైర్ అయిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల విధులలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల విధులు నిర్వర్తించే మాజీ సైనికులకు మరియు కేంద్ర పోలీస్ దళాల్లో పనిచేసిన వారి రవాణాకు, భోజనం సమకూర్చడంతో పాటు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇలా స్వచ్ఛందంగా సేవలందించాలనుకున్న మాజీ సైనికులు, కేంద్ర పోలీస్ బలగాల్లో పని చేసిన వారు 8500361036, 94407 96086 నంబర్లకు ఫోన్ చేసి అనకాపల్లి జిల్లా పోలీసులను సంప్రదించగలరని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ అప్పారావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కి అగనంపూడి ఏరియా సమస్యలు పై వినతి ఏ డి సి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 2** జీవీఎంసీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి అగనంపూడి ప్రాంతంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు వచ్చే సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 79 వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బలిరెడ్డి సత్యనారాయణ ఫార్మాసిటీ కలుషిత నీరు కొప్పాక నివాస ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు ఏలేరు కెనాల్ లో కలవటం వల్ల ఆ నీరు కలిసితమై ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి అగనంపూడి జాతీయ రహదారి వరకు విద్యుత్ దీపాలు వేయాలని నగర ప్రజలకి ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తున్న అగనంపూడి టోల్ ప్లాజా తొలగించాలని తలారి వాని పాలెం రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ రోడ్డు విస్తరణ చేయాలని ఎండాకాలం మంచి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక సమస్యలపై వినతి పత్రము అందజేయడం జరిగినది. గొలగాని హరి వెంకట కుమారి స్పందిస్తూ అందజేసిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో పెట్టి తగు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. స్టాండింగ్ కమిటీ సభ్యురాలు భూపతిరాజు సుజాత స్థానిక నాయకులు బొబ్బరి సూర్య గల్ల రాజు సింగిడి సింహాచలం గల్లా గణపతి మహిళా మండలి నాయకురాలు లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# పీలాతో మాజీ మంత్రికొణతాల భేటీ...

**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 2...** అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణతో అనకాపల్లి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గవరపాలెంలోని సంతోషిమాత గుడి సమీపంలో ఉన్న గోవింద సత్యనారాయణ కార్యాలయంలో భేటీ అయ్యారు మంత్రి రామకృష్ణ తన అనుచరులతో ఆయన కార్యాలయానికి విచ్చేశారు. రాజకీయ అంశాలపై చర్చించారు రానున్న ఎన్నికల్లో తన విజయానికి సంపూర్ణ



సహకారం అందించాలని కోరారు పార్టీ నిర్ణయం శిరోధార్యముని పార్టీ ఏది ఆదేశిస్తే దానికి కట్టుబడి ఉంటానని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే మన ముందున్న లక్ష్యం అని అన్నారు అందులో భాగంగానే తాను రామకృష్ణ గెలుపుకు కృషి చేస్తానని ప్రకటించారు.. కార్యకర్తల హర్షాతి రేఖల మధ్య ప్రకటించారు. ఇద్దరం మధ్య సానుకూలంగా చర్చలు జరిగాయి..ఇరు పార్టీలలో హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు గోవింద సత్యనారాయణ కార్యాలయం నినాదాలతో మారుమోగింది. త్వరలోనే భవిష్యత్ కార్యక్రమం చర్చించాలని ఇరు నాయకులు నిర్ణయించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మల్ల సురేంద్ర బుద్దేడ జోగి నాయుడు వాకాడ బాబు శ్రీరామదాసు గోవిందా చదరం నాగేశ్వరరావు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి



**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

**మహబూబాబాద్ బ్యూరో (గౌతమ్ న్యూస్) మార్చి, 02** :పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న పార్లమెంట్ ఎన్నికల విధులపై సంబంధిత జిల్లా నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు.ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విడుదల చేసిందని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు.పోలింగ్ విధులకు కావలసిన సిబ్బంది వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు.ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహించేందుకు జిల్లాలో 12 మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మరిపెడ లోని మోడల్ స్కూల్లో ఎన్నికల శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసు కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించిన నిర్వహణ తేదీలలో పాల్గొనని సిబ్బందికి కూడా తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సమావేశం నిర్వహించడం జరిగిందని స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలన్స్ టీమ్, వీడియో సర్వలెన్స్ టీం లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ప్రతి నియోజకవర్గానికి మూడు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎన్నికల అబ్జర్వర్లకు మోడల్ అధికారులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి విధులు కేటాయించడం జరిగిందన్నారు.పార్లమెంట్ ఎన్నికలకు సరిపోను ఈవీఎంలు సిద్ధం చేసినట్లు తెలియజేశారు.ఎన్నికల విధులకు కావలసిన వాహనాలను సమకూర్చాలని ఆర్టిఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు వలనర్బుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఓ పురుషోత్తం జిల్లా నోడల్ అధికారులు ఎన్నికలు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్త సంబంధానికి గురువు అయ్యాడు!!

## ఒకే కుటుంబంలో పథకాల పంట!!

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కరాటే లో ప్రతిభ!!

**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 3**ఆత్మరక్షణ యుద్ధ విద్యలో నిష్ణాతులైన ఒకపక్క వివాహమైంది కుటుంబ బరువు బాధ్యతలు భుజానపడ్డాయి సంతానం కలిగింది అయినా లెక్కచేయకుండా నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అగత్యాలు అరాచకాలు హత్యలు అత్యాచారాలు చూసి జీర్ణించుకోలేక ఒకే కుటుంబంలో రక్తసంబంధీకులందరూ కూడా తై కాం డో పోటీల్లో విశిష్ట ప్రతిభను కనబరిచి 25 మెడల్స్ సాధించిన ఘనత నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు



మండల కేంద్రం చెందిన బుద్ధారం మురహరి, బుద్ధారం రవికుమార్, సొంటి శివలీల, శరణ్య రెడ్డి తో పాటు కావ్య శ్రీ, బుద్ధారం తేజ వర్ధన్, బుద్ధారం యశస్వి, బుద్ధారం లోకనాథ్ కరాటి పోటీల్లో మెడల్స్ సాధించడమే కాక అనేక ప్రశంసా పత్రాలను అందుకోవడం గర్వకారణం , కోడేరు మండల కేంద్రం ప్రస్తుత నివాసం వనపర్తి కేటీఆర్ నగర్ కు చెందిన బుద్ధారం మురహరి 1996లో కుంగూ ఫూ లో 1999లో టైక్వాండో 2002 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బ్రాంచ్ మెడల్ సాధించి అప్పటినుంచి అంచలంచెలుగా కరాటిలో ప్రతిభను చూపిస్తూ 2004 సంవత్సరంలో హైదరాబాదు నగరంలోని రాష్ట్ర స్థాయి ఛాంపియన్ గా సిల్వర్ మెడల్ సాధించారు, అదేవిధంగా 2005 సంవత్సరంలో రాష్ట్రస్థాయి స్టేట్ లెవెల్ గోల్డ్ మెడల్ సాధించారు, తిరిగి 2008లో మురారి బ్లాక్ బెల్ట్ సాధించి నేషనల్ రిఫరీగా చరిత్ర సృష్టించారు తిరిగి 2003లో 38వ రాష్ట్రస్థాయి సీనియర్ కిరోగి పోటీల్లో పాల్గొని మూడవ స్థానం సాధించారు, మురహరి అంతటితోనే సరిపెట్టుకోకుండా తన రక్తసంబంధికులైన తన సతీమణి శరణ్య రెడ్డి తోపాటు తన తమ్ముడు బుద్ధారం రవికుమార్ ఆయన సతీమణి శివలీలతోపాటు బుద్ధారం మురారి కూతురు కావ్య శ్రీ బుద్ధారం బుద్ధారం తేజ వర్ధన్, తో పాటు బుద్ధారం రవికుమార్ కూతురు బుద్ధారం యశస్వి, బుద్ధారం లోకనాథ్, అనే చిన్న పిల్లలను తై కాండో కరాటిలో అద్భుత ప్రతిభను కనబరిచి పలువురు ప్రముఖుల ద్వారా ప్రశంసా పత్రాలు మెడల్స్ అందుకోవడమే కాక గొప్ప పేరు ప్రతిష్టలు పొందడం గర్వ కారణం బుద్ధారం మురహరి సహకారంతో ఆయన అడుగుజాడలో నడుస్తూ తన తమ్ముడైన బుద్ధారం రవికుమార్ 2002లో కరాటే లో శిక్షణ ప్రారంభించి 2003 లో ఆల్ మిక్సింగ్ కరాటే లో మూడో స్థానంలో ప్రతిభ కనబరిచి 2005 సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ద్వితీయ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించారు, అదేవిధంగా 2007 సంవత్సరంలో నాలుగవఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కరాటేలో సిల్వర్ మెడల్ సాధించారు, 2008 సంవత్సరంలో బ్లాక్ బెల్ట్ సాధించి వనపర్తి జిల్లాలను రికార్డు సృష్టించారు, మళ్లీ తిరిగి 2011 సంవత్సరంలో ఏడవ జిల్లా స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ రిఫరీ తీసుకున్నారు, అదేవిధంగా 2013 సంవత్సరంలో జాతీయస్థాయి సౌత్ జోన్ థైకండో ఛాంపియన్షిప్ పొంది మరో చరిత్ర సూచించారు, ఈ విధంగా 2017 లో కూడా నేషనల్ రెఫరీ కి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి ఎంపికయ్యారు, 2022 సంవత్సరంలో తిరిగి సిల్వర్ మెడల్ సాధించి ఘనవిజయం సూచించారు 2023 సంవత్సరంలో 38 తెలంగాణ స్టేట్ సీనియర్ కురిగి లో సిల్వర్ మెడల్ లో బుద్ధారం రవి కుమార్ విజయం సాధించగా 2023 సంవత్సరంలో గద్వాల నిర్వహించిన నేషనల్ రివరికి మళ్ళీ తిరిగి ఎంపికయ్యారు, ఈ విధంగా బుద్ధారం కుటుంబంలో చిన్న పిల్లలైనా బుద్ధారం కావ్య శ్రీ 2023 సంవత్సరంలో 36 తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ గురిగి లో ప్రతిభ కనపరిచారు, ఆమెతోపాటు 2021 సంవత్సరం లో బుద్ధారం యశస్వి బుద్ధారం లోకనాథ్ అనే ఇద్దరు చిన్నారులు జిల్లా స్థాయి గోల్డ్ మెడల్ సాధించి రికార్డ్ సృష్టించారు, చిన్న వయసులో కరాటే లో గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయం అని చెప్పవచ్చు, బుద్ధారం కుటుంబంలో బుద్ధారం మురహరి కృషి పట్టుదల వల్ల సహకారం వల్ల ఆయన ప్రోత్సాహం వల్ల తన తమ్ముడు బుద్ధారం రవికుమార్ తో పాటు ఆయన భార్యా పిల్లలను కరాటే లో సాధించిన విజయాన్ని తన విజయంగా భావించి మురారి ఇప్పటికి కూడా తన కుటుంబం కరాటే కుటుంబంగా పేరు పొందడం విశేషం ఆత్మరక్షణ విద్యగా ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అప్పుడే ఈ రాష్ట్రంలో దేశంలో మహిళలపై జరుగుతున్న అగత్యాలకు స్వస్తి చెప్పే అవకాశాలు ఉంటాయని ఈ విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను సన్మానించిన భట్టి యువసేన ప్రెసిడెంట్ నవీన్ కుమార్ దంతోజు








**టేకులపల్లి (గౌతమ్ న్యూస్) మార్చి 02:** టేకులపల్లి మండలంలో శాఖలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్, టేకులపల్లి ఎమ్మార్వో శ్రీ నాగ భవాని, ఎంపీడీవో రవీందర్, మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ దంతోజు.

## బడుగు బలహీన వర్గాలను అట్టడుగుకు తొక్కేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**గౌతమ్ న్యూస్ నందిగామ** శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ శ్రీమతి తంగిరాల సౌమ్య కార్యాలయం నందు ఈ నెల 5 వ తారీఖు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా బహిరంగ ప్రదేశంలో నారా చంద్రబాబునాయుడు జయ హో బీసీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ/మండల స్థాయి తెదేపా బీసీ సెల్ నేతలతో సమావేశం నిర్వహించిన తెలుగుదేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య . అనంతరం నందిగామ ఆర్డీవో గారికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గ ప్రజానీకానికి బీసీ కార్పొరేషన్ ద్వారా రావలసిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగినది

## నందిగామ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఉచిత ఇసుక ఇస్తాను: జై భీమ్ శ్రీనివాస్



**గౌతమ్ న్యూస్ నందిగామ** చందర్లపాడులో మీ ఇంటికి..... మీ జైభీమ్ శ్రీనివాస్ ప్రచార కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గంలోని ,చందర్లపాడు గ్రామంలో టిఆర్ఎస్ మేనిఫెస్టోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచుతూ నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే ఉచిత ఇసుక ఇస్తానని ప్రతి గడపకు వెళ్లి తెలియజేస్తున్నారు. జై భీమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన నందిగామ నియోజకవర్గంలో ఉన్న జాతీయ సంపద అయినటువంటి ఇసుకను మన నందిగామ ప్రజలకి ఉపయోగించకుండా, డబ్బు అనే అత్యాశతో పక్క ప్రాంతాలకు, మరియు ప్రక్క రాష్ట్రాలకు తరలించడం చాలా దారుణమని తెలిపారు.మన నందిగామ నియోజకవర్గంలో ఉన్న జాతీయ సంపద అయిన ఇసుకనే రోజు ప్రతి రాత్రి , అర్ధరాత్రి 500 పెద్దపెద్ద లారీలతో తీసుకొని అక్రమ రవాణా చేయడం వల్ల భవిష్యత్తులో ఆ ప్రాంతంలో భూకంపాలు వచ్చే ప్రమాదం ఉంది అని ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు. నందిగామ నియోజవర్గంలోనే ప్రతి ఓటరు ఈ విషయాన్ని గుర్తించి, గమనించి భవిష్యత్తులో తెలుగు రాజాధికార సమితి పార్టీ అనగా టిఆర్ఎస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి జై భీమ్ శ్రీనివాస్ అనే నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నందిగామ ప్రజలందరికీ ఉచితంగా ఇసుక ఇస్తాను అని హామీ ఇచ్చారు. మరియు నందిగామ నియోజకవర్గం లో ఉన్న ఇసుకని వేరే ప్రాంతాలకు, వేరే రాష్ట్రంలో తరలించకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఓట్లు వేసి మన ఇసుక మనమే కొనుక్కోవడం ఏమిటి అని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో నాకు ఓటు వేసి మీ ఇసుక మీ ఇంటికి తీసుకెళ్లండి అని ప్రచారం నిర్వహిస్తున్నారు.

## రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన నరసింహారావుపాలెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి భాస్కరరావు

**గౌతమ్ న్యూస్ నందిగామ** తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన బొమ్మిశెట్టి భాస్కరరావు బొమ్మిశెట్టి భాస్కరరావు గారిని శాలువాతో సత్కరించి.. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం అవ్వడంతో.. నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్



మొండితోక జగన్ మోహన్ రావు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం వీరులపాడు మండల నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు ..
ఈ సందర్భంగా బొమ్మిశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించి.. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ రుణపడి ఉంటానని.. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ బొమ్మిశెట్టి భాస్కరరావు గారు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, నేడు వారి సతీమణి నరసింహారావు పాలెం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని.. అదేవిధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కూడా క్రియాశీలకంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేశారని.. వివిధ హోదాలలో ప్రజలకు ఎన్నో సేవలు అందించారని.. నేడు ఆయన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారని.. వారు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన అభినందించి.. శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు ..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు ..

# ఎండాకాలం సెలవులు వెంటనే ప్రకటించాలి

**భూక్యా రమేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు**




**టేకులపల్లి గౌతమ్ న్యూస్ మార్చి 02:**అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఎండాకాలంలో సెలవులు ప్రకటించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి సిడీపీఓ ఆఫీసు ఎదుట అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమం భూక్యా రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలకు, హెల్పర్లకు, పిల్లలకు అందరికీ వేసవి కాలంలో సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాల్సిన పాత బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు దాహార్తి తీర్చేలా నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న స్టేషనరి బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లో స్థానిక సమస్యలు అన్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వీరన్న, నందిపటి రమేష్, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాళ్లు శకుంతల , సారమ్మ, రాధ,రాజేశ్వరి,జయశ్రీ, సుజాత, భద్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# జీవో ఎంఎస్ 3కి బదులుగా నూతన చట్టం చేయాలి



**టేకులపల్లి గౌతమ్ న్యూస్ మార్చి 02:5** వ షెడ్యూలు ప్రాంతంలో జీవో ఎంఎస్ 3కి బదులుగా నూతన చట్టం చేసిన తర్వాతే మేఘా డీఎస్సీ నిర్వహించాలనీ టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగాఆయనమాట్లాడాతు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టికల్ 244(1) ప్రకారం గా ఐదవ షెడ్యూలు ప్రాంతంలో పైరా ఒకటి మరియు రెండులను అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక షెడ్యూల్ ట్రైబల్ కి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,3 నీ ప్రత్యేక చట్టం చేయాలనీ రాష్ట్ర ప్రభత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేఘా డి ఎస్ సి ఉపాధ్యాయ పోస్టులలో జీవో ఎంఎస్3నీ అమలు పరచాలని డిమాండ్ చేశారు.

# సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి....!!

– జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో (గౌతమ్ న్యూస్) మార్చి,02 :**సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు ఈ నెల 3వ తేదీ నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను మార్చి 6, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 13, 27 తేదీలలో రెన్యువల్స్ కు స్లాట్ బుక్ చేసుకోవాలన్నారుకొత్తగా సదరం సర్టిఫికెట్ పొందవలసినవారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.
స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ లో చార్జి క్రింద 35 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.

# అనాథలైన.. అభాగ్యులైన నా వాళ్ళే

**నిరుపేదలకు సొంతంగా ప్రతి నెల పింఛను అందిస్తున్న డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు**



**ఆనకపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ కె.కోటపాడు,మార్చి,02** .అనాథలు, అభాగ్యులకు తామెప్పుడూ అండదండగా ఉంటామని, అంట ఒకే కుటుంబంగా సాగుతామని వారందరు తమవాళ్ళేనని మంత్రి తెలిపారు. కోటపాడు గ్రామానికి చెందిన పండూరి నూకరత్నం, ఈశ్వరమ్మ తల్లితండ్రులను కోల్పోయారు. ఎటువంటి జీవనాధారం లేకుండా బ్రతుకు భారమై జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు ఏ విధమైన అర్హత లేకపోవడంతో మరింత దీనావస్థకు చేరుకున్నారు. కాగా మంత్రి డిప్యూటీ సియం గడప గడపకు పర్యటనలో భాగంగా నూకరత్నం,ఈశ్వరమ్మలు తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి సమస్య పట్ల మంత్రి చాలించి వారిని ఆదుకోవడానికి తనవంతుగా ప్రతినెలా పింఛను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో భాగంగా మార్చి 2 వ తారీఖున స్వయంగా వారి గ్రామానికి చేరుకుని నగదును అందజేశారు. ఇదే విధంగా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం నుండి లబ్ది చేకూరేంత వరకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి తెలిపగా గ్రామస్తులుహార్షంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట జెడ్పీటీసీ అనురాధ,ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## కాంపౌండబుల్ కేసులను జాతీయ లోక్ అదాలత్ లో ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో కోర్ట్ కానిస్టేబుల్స్/కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది చొరవ తీసుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.,




**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్, మార్చి 2:** జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు కానిస్టేబుల్స్ మరియు కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూకాంపౌండబుల్ కేసులను మార్చి 16, జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో కోర్ట్ కానిస్టేబుల్స్/కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.
రాజీ చేసుకోదగిన కేసుల్లో ఉభయ పక్షాల వారిని లోక్ అదాలత్ ప్రవేశపెట్టడం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా మరియు డబ్బు వృధా కాకుండా చేయగలిగిన వారమవుతామన్నారు.
పబ్లిక్ ప్రసిక్యూటర్ లతో పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు తో అనుసంధానంగా ఉంటూ కేసుల్లో కన్విక్షన్ శాతం పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతిరోజు కోర్టులో జరిగే విషయాలపై స్థానిక ఎస్.హెచ్.ఓ లకు సమాచారం తెలియజేసి మరుసటి రోజు జరిగే విచారణకు సంబంధించి సాక్షులకు బ్రీఫింగ్ చేయడం ద్వారా కోర్టులో వారు సాక్ష్యం చెప్పడం ద్వారా శిక్షలు పడేవిధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు జరిగే ప్రక్రియ కోర్టు విచారణ దశలో సమన్లు, ఎన్.బి.డబ్ల్యూ సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసే విధంగా స్థానిక ఎస్.హెచ్.ఓ లకు తెలపాలన్నారు. నిబద్ధతతో పనిచేసి కన్విక్షన్ శాతం పెంచే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.
ఈ సమావేశంలో డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, సి.ఎం.ఎస్ ఎస్సై రామారావు జిల్లాలోని కోర్టు కానిస్టేబుల్స్ మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపాద రావు ఆదర్శ నాయకుడు



**గౌతమ్ న్యూస్ (తొర్రూరు ప్రతినిధి) మార్చి 02** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు ఆదర్శ నాయకుడని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో మాజి స్పికర్ శ్రిపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శ్రీపాదరావు అజాతశత్రువుగా రాజకీయాలకు వన్నెతెచ్చాడని, రాజకీయాలు ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు. మార్చి 2 తేదిన ఆయన జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని తెలిపారు. 1983 నుంచి మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశాడని,ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా పనిచేసి పదవికి వన్నెతెచ్చాడని పేర్కొన్నారు.శ్రీపాదరావు బాటలో ఆయన కుమారుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నడుస్తున్నాడని,రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు.
రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడడం శుభ పరిణామమని,వివిధ ఆలయాల్లోని అర్చకులకు ధూప దీప నైవేద్యం పథకం కింద వేతనాలు మంజూరు చేయడం స్వాగతించదగిందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాలయ భూములను పరిరక్షించాలని, వాటికి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఇనాం భూములను అర్చకుల పేర పట్టాలు ఇప్పించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు గంగు నవీన్ శర్మ,నాయకులు అలహరి శ్యాంసుందర్, గోవర్ధనం రాము,బైరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ మండల ఉపాధ్యక్షులుగా మల్లెపాక అనిల్ నియామకం

**బిఎస్పీ చిన్నగూడూరు మండల అధ్యక్షులు డెంకెల నవీన్ గౌడ్**





**చిన్నగూడూరు మార్చి 2 (గౌతమ్ న్యూస్)** బహుజన్ సమాజ్ పార్టీ చిన్నగూడూరు మండల ఉపాధ్యక్షులుగా గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక అనిల్ ను నియమించినట్లు బిఎస్పీ చిన్నగూడూరు మండల అధ్యక్షులు డెంకెల నవీన్ గౌడ్ తెలిపారు. మండల నిర్మాణంలొ భాగంగా చురుకైన వారిని వివిధ పదవుల్లో నియమిస్తున్నట్లు అన్నారు. ఈసందర్బంగా నూతన మండల ఉపాధ్యక్షులు మల్లెపాక అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతొ మండల ఉపాధ్యక్షులుగా నియామకానికి సహకరించిన బిఎస్పీ మండల, అసెంబ్లీ, జిల్లా నాయకులకు మండల నిర్మాణ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని ఆరెస్పి బాటలో అడుగులేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# ఇష్టరాజ్యాంగ అంగన్వాడీ సిడిపిఓ

**15 ఏళ్లుగా ఒకే సెంటర్లో పనిచేసిన ఆయను వేరే సెంటర్ లో పనిచేయిస్తున్న వైనం**
**ఆయా పనిచేసేది ఒక సెంటర్లో జీతం తీసుకునేది మరో సెంటర్లో**
**సిడిపిఓ ను సూపర్వైజర్ ను పత్రికా వివరణ అడిగితే పొంతన లేని సమాధానాలు**
**విరి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని కోరుతున్న అంగన్వాడి టీచర్ సుకన్య**







**గౌతమ్ న్యూస్ (తొర్రూరు ప్రతినిధి)మార్చి 2** తొర్రూరు పట్టణ కేంద్రంలొ భగత్ సింగ్ నగర్ అంగన్వాడి సెంటర్లో 15 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడి ఆయా ను గత ఎనిమిది నెలలుగా వేరే సెంటర్ కు సూపర్వైజర్ సిడిపిఓలు మార్చి అంబేద్కర్ నగర్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ లో ఆయా ను పనిచేయిస్తున్నారని భగత్ సింగ్ నగర్ సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ సుకన్య ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా సెంటర్లో చదువుతున్న పిల్లలను అంగన్వాడి టిచరుగా పని చేస్తున్న తనను సిడిపిఓ సూపర్వైజర్లు ఇద్దరొకటై ఇబ్బందులకు గురి చేస్తున్నారని సుకన్య పత్రికా ముందు ఆరోపించారు. ఈ అంశంపై సిడిపిఓ కు సూపర్వైజర్ కు పలుమార్లు సుకన్య విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ను వేరే సెంటర్లో పని చేయించి నా సెంటర్లోనే పని చేస్తున్నట్లు గత ఆరు నెలల నుంచి ఆయాకు జీతం ఇస్తున్నారని వారు తెలిపారు. సుమారు ఎనిమిది నెలల పరిధిలో ఆగస్టు 17 తారీకు నుండి నేటి వరకు భగత్ సింగ్ నగర అంగన్వాడి సెంటర్ కు ఆయా రాలేదని సిడిపిఓ ను సూపర్వైజర్ ను అంగన్వాడి టీచర్ సుకన్య ఈ అంశంపై నిలదీస్తే అక్టోబర్ నెలలో ఐదవ తేదీన ఆయమ్మ అయిన రూప ను సూపర్వైజర్ సిడిపిఓ ఆఫీసుకు పిలిపించుకొని నాపై తప్పుడు ఫిర్యాదు చేయించి సిడిపిఓ సూపర్వైజర్ నన్ను మానసిక క్షోభకుగురి చేస్తున్నారని వారు తెలిపారు. వీరిద్దరి తిరుములంగా తనకు ఆత్మహత్య శరణ్యగా మిగిలిందని సుకన్య పత్రిక ముందు కన్నీళ్ల పర్యంతమయ్యారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి సిడిపిఓ సూపర్వైజర్ తీరుపై విచారణ చేపట్టి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సుకన్య కోరారు. ఈ విషయంపై సిడిపిఓ ను సూపర్వైజర్ ను పత్రిక వివరణ కోరగా ఎలాంటి అధికారికమైన ఆధారాలు లేకుండా, వారిరువురి మధ్య వ్యక్తిగత గోడలు ఉన్నాయంటూ విషయాన్ని దాటవేయడం జరిగింది. ఆయాను వేరే సెంటర్లో పనిచేయుచుటకు ఏమైనా ఆర్డర్ ఇచ్చారా అని అడిగితే అలాంటి ఆర్డర్ ఏమి ఇవ్వలేదంటూ సమాధానం ఇవ్వడంతో చర్చనీయాంశంగా మారింది. ఇద్దరి తిరు పై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారొ సిడిపిఓపై సూపర్వైజర్ పై విచారణ చేపట్టి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# ఓకే గ్రామంలో ఇద్దరు గురుకుల ఉపాధ్యాయులు





**ములకలపల్లి ఫిబ్రవరి 2 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రామచంద్రపురం పంచాయితీ లో ఒకే గ్రామంలో ఇద్దరు గురుకుల ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందిన అభ్యర్థులు ఒక అభ్యర్థి బోలుసుపాటి అప్పారావు, టీజిటి (తెలుగు)రెండో అభ్యర్థి జూబ్బురు శ్రీనివాసరావు, టీజీటీ సోషల్ గా ఎన్నికైన వారిని రామ చంద్రపురం మాజీ సర్పంచు సున్నం సుధాకర్ అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మా గ్రామంలో ఇద్దరికీ ఉద్యోగం రావడం నాకు చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు

## మహమ్మదాపూర్ లో
# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పనులలో భాగంగా గ్రామంలోని వడ్డెర కాలనీలో 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఇట్టి వాటర్ ట్యాంకు అంచనా వ్యయం రూ.20 లక్షలు. ఈ ఇట్టి వాటర్ ట్యాంకు భూమి పూజ కోసం మంత్రిగారు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా ఈ ఎండాకాలంలో నీటి బిందెతో బయటికి వెళ్లొద్దు అని దృఢ సంకల్పంతో పనిచేస్తుండగా మహమ్మదాపూర్ లో ఎత్తైన కాలనీకి నీళ్లు రావడం కొంచెం ఇబ్బంది ఉన్నది అని మిషన్ భగీరథ డి ఈ మేడం చెప్పగానే మీరు అక్కడికి వెళ్లి వారికి నీరు ఎలా అయితే ఇవ్వగలుగుతామో ఆలోచన చేసి వారికి తొందరగా ఇట్టి వాటర్ ట్యాంకును పూర్తిచేసి అక్కడున్న గ్రామ ప్రజలకు నీటిని అందించాలని బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి మంత్రివర్యులైన పొన్నం ప్రభాకర్ గారు చెప్పడం జరిగినది మంత్రి గారి ఆదేశాల మేరకు ఈరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం చేశారు.
ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు కాలనీలోని నీటి ఎద్దడి నివారణకు పలుమార్లు విన్నవించుకోగా గత నెలలో అడిషనల్ కలెక్టర్ పర్యటించి గ్రామంలోని నీటి ఎద్దడి నివారణకు, మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఆర్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రుహినా తస్కిన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ మమత,ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీటీసీ పిట్టల శ్రావణి, మాజీ సర్పంచ్ పిట్టల సంపత్, గ్రామ సెక్రెటరీ హరిబాబు, పిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు, గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ కు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్



**ములకలపల్లి ఫిబ్రవరి 2 :** రాత్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రామచంద్రాపురం లో సిసి రోడ్ శంకుస్థాపన లో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ పాల్గొని పనులు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో మండలంలో అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు అందుతాయని కరెంటు అంతర్గత రోడ్లు పాఠశాలల మరమ్మత్తు లు త్వరలో చేపడతామని అన్నారు కార్యక్రమం లో జిపి సెక్రటరీ స్పెషల్ ఆఫీసర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ,సున్నం సుధాకర్ జుబ్బూరి ,శ నగపాటి రవి ,సురభి రాజేష్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గతంలో నిర్మించినమురుకు కాలువలు రాబోవు రోజులకు ఉపయోగపడు విధంగా నిర్మాణం చేపట్టకపోవడం వలన మురుగునీరు నిలిచిపోతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ అర్బన్ న్యూస్** తమతమ ప్రాంతాలలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టే వారిని కాలువలలో మట్టి పడకుండా చూడవలసిన బాధ్యత స్థానికులేదేన్నారు ఇంటి నిర్మాణం చేపట్టేవారు మురుగుకాలువుల పై స్లాబ్ వేయడం వలన కాలువలలో పేరుకుపోయిన చెత్త చదరాన్ని తొలగించాలంటే సాధ్యపడడం లేదన్నారు డివిజన్లోని అనేక ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని నూతన కాలని లో మౌలిక సదుపాయంలు కల్పించుటకు తగు చొరవ చూపుతానన్నారు చెత్త చేదరాన్ని మురుగు కాలువలలో వేయకూడదని స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందజేయాలని ఆయన కోరారు నాన మియా తోటలో కొన్ని ప్రాంతాలలో కార్పొరేటర్ మరుపల్ల రవి గారు పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు జవాన్ ప్రశాంత్ లు ఉన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పల్స్ పోలియోను విజయవంతం చేయండి డాక్టర్ సాయి కళ్యాణ్



**ములకలపల్లి** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వరా వుపేట నియోజకవర్గం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండలం మంగపేటా 3/3/2024 నుండి 5/3/2024 వరకు మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగును. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో 2550 మంది ఐదు సంవత్సరంల వయసులోపు పిల్లలందరి టార్గెట్ గా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగును.మొదటిరోజు 3/3/2024 న పల్స్ పోలియో బూత్ యాక్టివిటీ జరుగును. మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 35 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటిరోజు పిల్లలు వారికి దగ్గరలో గల బూత్ లకు వెళ్లి పోలియో వ్యాక్సిన్ తీసుకోవలసి ఉంటుంది. మొదటిరోజు మిస్ అయిన పిల్లలకు రెండవ రోజు మూడవ రోజు పల్స్ పోలియో టీముల ద్వారా ఇంటింటికి వెళ్లి పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగును. మూడు రోజులలో 100% ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగును.

ఈ కార్యక్రమం సందర్భంగా ఈరోజు మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ద్వారా పల్స్ పోలియో ర్యాలీ ములకలపల్లి ప్రధాన సెంటర్ నందు నిర్వహించడం జరిగినది.

## మీ ఎమ్మెల్యే మి గ్రామంలో మి ఇంటికి కల్యాణ లక్ష్మి చెక్కు పంపిణి



**దమ్మపేట ఫిబ్రవరి 2 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, బిజగ్గారం పంచాయతీ , జగ్గారం గ్రామం లో, మీ ఎమ్మెల్యే మీ ఇంటికి. అను ప్రోగ్రామ్ ద్వారా ఇటీవలే మంజూరైన కళ్యాణ లక్ష్మి, మరియు బిబిషాదీముబారక్, చెక్కులను మండల అధికారులతో కలసి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో కలిసి దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోయం వెంకటేష్ చెక్ ను, అందజేశారు.ఊకె ముత్తమ్మ , వారి స్వగృహం లో అందిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు బిశ్రీ జారే ఆదినారాయణ లి.....
ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.....

# ఈ సృష్టికి మూలం, ఈ సృష్టిలోనే గొప్ప దృగ్విషయం మహిళలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







**హైదరాబాద్ న్యూస్ మార్చి 2** మహిళల ప్రగతి పైనే ఈ దేశ ప్రగతి ఆధారపడి ఉందని అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్ ప్రాంతంలోని టిఎస్ ఎస్ పిడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి గారికి విద్యుత్ శాఖ మహిళా ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిగారు కేక్ కట్ చేసి, మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి గ్రూప్ ఫోటో, సెల్ఫీలు దిగారు. రానున్న (మార్చి 8న) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులనుద్దేశించి మంత్రిగారు ప్రసంగించారు. అక్కగా, చెల్లిగా, భార్యగా, తల్లిగా ఈ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మంత్రి అన్నారు. ప్రతి వ్యక్తి మహిళల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని సూచించారు. భర్త భార్యకు సరైన గౌరవం ఇస్తేనే అతనికి సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. నాడు ప్రధాని రాజీవ్ గాంధీ అమలు చేసిన రిజర్వరేషన్ల వల్లనే తాను ఎంపిపి అయి, తర్వాత కాలంలో ఎమ్మెల్యే, మంత్రిగా ప్రస్థానం సాగిస్తున్నానని మంత్రి సురేఖ తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్టసభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ మహిళా సాధికారతకు నిజమైన అర్థాన్ని ఆచరణలో చూపి స్తామని మంత్రి స్పష్టం చేశారు. తన కోరికను మన్నించి తనకు ఘనంగా స్వాగతం పలికేందుకు వెచ్చించాలనుకున్న డబ్బును సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నందుకుగాను ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఈ సందర్భంగా మంత్రిగారు అభినందించారు.



# రిజర్వాయర్లు మరియు నదుల వంటి తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రివర్యులు శ్రీమతి శ్రీ ధనసరి అనసూయ సీతక్క ఆదేశించారు

**హైదరాబాద్ ఎర్రమంజిల్ న్యూస్ మార్చి 2**
మిషన్ భగీరథ ఇంజనీర్-ఇన్- చీఫ్ ఆఫీస్, ఎర్రమంజిల్, హైదరాబాద్ లో గ్రామీణ తాగునీటి సరఫరా పరిస్థితి పై పూర్తిస్థాయి సమీక్ష జరిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాగునీటి వనరులైనటువంటి రిజర్వాయర్ల వారీగా ప్రస్తుతం ఉన్న నీటి నిలువలపై సమక్షించారు. రిజర్వాయర్లు మరియు నదుల వంటి తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని గౌరవనియ మంత్రి ఆదేశించారు.
గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలు, ఆవాసాలు, తండాలు, గుడాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు.
ప్రత్యేకంగా పూర్వపు అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని పంపుసెట్ల సమస్యను త్వరితంగా పరిష్కరించి వేసవిలో ఎటువంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. పైపులైన్లు పగిలిపోయిన లీకైన వెంటనే వాటిని సరిదిద్దు నీటి సరఫరాను




అదే రోజు పునరుద్ధరించాలి ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని ఆదేశించారు.గౌరవ ముఖ్యమంత్రి గారు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ లో తాగునీటి అవసరాల నిమిత్తం ప్రతి నియోజకవర్గంలో ఒక కోటి రూపాయలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయి అవసరాలను గమనించి జాగ్రత్తగా వినియోగించుకోవాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని గౌరవ మంత్రివర్యులు సూచించారు.ఈ వేసవిలో తరచూ సమీక్షలు నిర్వహించాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. చీఫ్ ఇంజనీరింగ్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలి. మండల స్థాయి మిషన్ భగీరథ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలి.సమీక్ష సమావేశంలో పంచాయతీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంజనీరింగ్ చీప్ కృపాకర్ రెడ్డి తో పాటు ఇతర మిషన్ భగీరథ చీఫ్ఇంజనీర్లు,సూపరింటెండింగ్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



**భద్రాచలం: మార్చి,02**
భద్రాచలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను శనివారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ కు చెందిన కార్తీక్ రావు, దుర్గ ప్రసాద్ లు మల్కాజ్‌గిరి నుండి గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి 1950 గ్రాముల ఎండు గంజాయి, రెండు ఫోన్లు, బైక్ను స్వాధీనం చేసుకుని, పంచనామా కింద కేసు బుక్ చేసి భద్రాచలం స్టేషనుకు అప్పగించారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎక్కుల పంపిణీ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు



**దమ్మపేట ఫిబ్రవరి 2 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, బిబాలరాజు గూడెం పంచాయతీ , దిబ్బగూడెం గ్రామం లో, ఎమ్మెల్యే మీ ఇంటికి. అను ప్రోగ్రామ్ ద్వారా ఇటీవలే మంజూరైన కళ్యాణ లక్ష్మి, మరియు బిబిషాదీముబారక్, చెక్కులను మండల అధికారులతో కలసి (ఇరవైఆరవ )చెక్ ను, కొమరం సీత , వారి స్వగృహం లో అందిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు బిజారే ఆదినారాయణ
ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.....

# పేకాట రాయులు అరెస్ట్



**అన్నపురెడ్డిపల్లి మార్చి2/**మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ శివారు తంగేళ్ల గుంపు గ్రామంలో శనివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో స్థానిక ఓ మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసిన స్థానిక ఎస్సై సయ్యద్ షాహినా పట్టుబడిన వ్యక్తుల నుంచి 12300 డబ్బులు, ఐదు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నట్లు వారు తెలియపరిచారు. పట్టుబడిన వ్యక్తుల పేర్లు 1 ఉబ్బెన వెంకట్. 2 పరస దుర్గారావు. 3 గుర్రం శ్రీ రామకృష్ణ. 4 మాణికల బాలరాజు. 5 చెన్ను మోహన్ రావు. 6 బొల్లెపోగు వెంకటేశ్వర్లు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర , సారపాక వారి ఆధ్వర్యం లో అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఆర్థిక సాయం...




ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర వారు జరిగిన సమావేశంలో, మేము తోడు న్నాము అంటూ అనారోగ్యానికి గురైన వృద్ధురాలికి వైద్య నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు .ఈ కార్యక్రమం ప్రస్తుత ఐటీసీ రోటరీ క్లబ్ ప్రసిడెంట్ రో. జయంత్ కుమార్ దాస్ మరియు సెక్రెటరీ %ఖఞా% గోవిందరావు నిర్వహించారు . ఈ కార్ర్యక్రమానికి రొటేరియన్లు చెంగల్ రావు, డాక్టర్ విజయ్ కుమార్, చాంద్ బాషా, నాగ మల్లేశ్వరరావు, సాయిరాం, బి మోహన్ రావు, మరదాన శ్రీనివాస రావు, రంజిత్, సూర్య ప్రకాష్, బసప్ప రమేష్, సత్యనారాయణ, ఏసోబు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికీ రోటరాక్ట్ ప్రెసిడెంట్ శ్రీ నీలి మురళి మరియు సెక్రెటరీ గాయత్రి కూడా హాజరయ్యారు.

## కరీంనగర్ బిజెపి లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పేరును ప్రకటించిన కేంద్ర బిజెపి అధిష్టానం



**కరీంనగర్ :** కరీంనగర్ బిజెపి లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పేరును ప్రకటించిన కేంద్ర బిజెపి అధిష్టానం సికింద్రాబాద్ నుండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, నిజామాబాద్ నుండి ధర్మపురి అరవింద్, చేవెళ్ల, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జహీరాబాద్ బీబీ పాటిల్, మల్కాజిగిరి, ఈటల రాజేందర్, హైదరాబాద్, డాక్టర్ మాధవి లత, నాగర్ కర్నూల్, పీ భరత్, భువనగిరి, బూర నరసయ్య గౌడ్

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు.పవార్. రామారావు పటేల్



**భైంసా మార్చ్.2**
భైంసా పట్టణంలోని కిసాన్ గల్లిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను లిస్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ లి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.లబ్ధిదారులు 200 యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్,ను ఉపయోగించినా అందులో నుంచి 200,యూనిట్లను తీసివేసి బిల్లులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ,స్థానిక కౌన్సిలర్ గాలి రవి . అసెంబ్లీ కన్వీనర్ తాడే వార్ సాయినాథ్ , పట్టణ అధ్యక్షులు మల్లేష్ , అల్లెం దిలీప్ , గౌతం పింగ్లే గారు, కోర్వ శ్రీకాంత్ గారు, పట్టణ భాజాపా నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ అధికారులు, ఉన్నారు.

## భద్రాద్రి జిల్లా కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలి

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జూలూరుపాడు మార్చి,02:**
హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఇ.వి.వేణుగోపాల్ లు దమ్మపేటలో జూనియర్ సివిల్ జ్యుడీషియల్ కోర్టు ప్రారంభోత్సవానికి వెళుతూ, సింగరేణి బంగ్లోస్ గెస్ట్ హౌస్ లో ఆగిన క్రమంలో, కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో సన్మానించారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలని, పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని, వారి న్యాయపరమైన సమస్యలకోసం వరంగల్ వెళ్లాల్సి వస్తుందని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని కొత్తగూడెం కేంద్రంగా లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులకు తెలిపారు. తన ప్రతిపాదనపై న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు.

## మండల సర్వ సభ సమావేశం



**2 మార్చి 2024 మిర్యాలగూడ :** మండల కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు ఎం ఎల్ ఏ బత్తుల లక్ష్మారెడ్డి ... వివిధ విభాగాలకు చెందిన మండల అధికారులు, కార్యదర్శులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.. అలాగే కార్యదర్శులు అందరూ నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని మీ ఉన్నత అధికారులకు తెలియబరిచి పరిష్కరించాలి.. అలాగే ఎంపిడిఓ గారు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు గ్రామాల్లోని కార్యదర్శులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ వారికి సూచనలు చేయాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో





**అన్నపురెడ్డిపల్లి మార్చి 2/** నేడు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక శనివారం సిబ్బంది కి తెలియచేశారు. ముఖ్యంగా 0–5 సంవత్సరాల పిల్లల అందరికీ పోలియె చుక్కలు వేయించాలి అని శనివారం ఎర్రగుంట ప్రధాన కూడలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న పిల్లలు 0–5 సంవత్సరాలు గల వారూ 3147, రూట్లూ 2, బూత్ లూ 24. పాల్గొనున్న సిబ్బంది సంఖ్య 103 ఈ కార్యక్రమం ఈరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బూత్ లలో పిల్లలకు సిబ్బంది చుక్కలు వేయబడును. రేపు గృహ సందర్శన చేసి మిగిలి పోయిన పిల్లలను గుర్తించి చుక్కలు వేయబడును. మొబైల్ టీమ్ ఆధ్వర్యంలో ఇటుకల బట్టీలు, వలస గ్రామాల పిల్లలను గుర్తించి చుక్కలు వేయబడును. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది సి హెచ్ ఓ పుల్లమ్మ, హెచ్ ఇ ఓ కృష్ణయ్య, ఎమ్మెల్ హెచ్ పి హేమలత, ఫార్మసీ ప్రసాద్, ఎల్ టి కళ్యాణ్, స్టాఫ్ నర్స్ ధనలక్ష్మి, పీహెచ్సీ సిబ్బంది లక్ష్మి, ఆషా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రముఖ సామజిక కార్యకర్త, పీవీ సేవా సమితి పిడిశెట్టి రాజు



**సిద్దిపేట జిల్లా : మార్చ్02,** (హుస్నాబాద్ నియోజకవర్గం / గ్రామపంచాయతీ ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు, స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ, జయంతి వేడుకలు ప్రముఖ సామజిక కార్యకర్త, మాజీ ప్రధాని పివి నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న, మాజీ ప్రధాని దివంగత మహానేత పీవీ నరసింహారావు కి అత్యంత సమీప బంధువుగా, వారి స్ఫూర్తితో అఖిల భారత కాంగ్రెస్ కమిటి మాజీ కార్యదర్శి గా కీలక నేతగా, ఎమ్మెల్యే గా గెలుపొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొమ్మిదవ శాసనసభ స్పీకర్ గా 1989నుండి 1994 వరకు పనిచేశారు. వీరి హయాంలో మొదటిసారిగా శిశు సంక్షేమ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వారి కుమారుడు శ్రీధర్ బాబు తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్ర మంత్రిగా ప్రజల మనసు గెలిచిన నాయకుడుగా ప్రఖ్యాతి పొందారు. ఈకార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నమిలికొండ ఐలయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వెల్దండి వెంకటరమణ నేత, కట్కోజ్వాల కిషన్ చారి,ఏస్ రమేష్ పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండల కేంద్రంలో పోలియో వ్యాధిపై అవగాహన ర్యాలీ



**జూలూరుపాడు మార్చి, 3:** జూలూరుపాడు మండల కేంద్రంలో పల్స్ పోలియోపై జూలూరుపాడు పిహెచ్సి సిబ్బంది మార్చి మూడు నాలుగు ఐదు తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పోలియోను నిర్మూలించాలని, అవగాహన ర్యాలీ నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, అంతకుముందు పోలియో చుక్కలు వేయించుకున్న వారు కూడా అదనంగా మరలా వేయించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అంగన్వాడీ కేంద్రాలలో, బస్టాండ్ రైల్వే స్టేషన్లో, పోలియో చుక్కల బూత్ లలో పోలియో చుక్కలు వేయుటకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను పోలియో మహమ్మారి నుంచి కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది డాక్టర్ రాకేష్, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ తేజస్వి, వి వెంకటేశ్వర్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, రత్న కుమార్ హెల్త్ సూపర్వైజర్, రాధిక హెల్త్ విసిటర్, సుభద్ర హెల్త్ విసిటర్, కృష్ణ హెల్త్ అసిస్టెంట్, సౌమ్య ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ వేడుకలు నిర్వహించిన హెూలీ ఫ్యామిలీ స్కూల్



**మణుగూరు మార్చి 2**
మండలంలోని , పి. వి. కాలనీ నందు గల హెూలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఫాదర్ జేసురాజ్ మాట్లాడుతూ, సైన్స్ అనేది జీవితంలో, అనువైన పరిశోధన, విద్యార్థులు వీటిని విద్యార్థి దశలోనే సృజనాత్మకత, అనేది చాలా ప్రాముఖ్యమైనదని, అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జెస్సి, ప్రిన్సిపల్ సిస్టర్, సిస్టర్ కృప, సిస్టర్ లిజి ఉపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు రఘు, పి ఈ టి, సోలం శీను, అనిత టీచర్, శ్రీను, సతీష్ సార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను కాపాడండి

**-మణుగూరు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి**



**మణుగూరు మార్చి 2**
మణుగూరు మండలంలోని ప్రభుత్వ భూములు కాపాడాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి శుక్రవారం మణుగూరు తాసిల్దార్ రాఘవ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ... మణుగూరు లోని ప్రధానంగా సమితి సింగారం, మణుగూరు, పగిడేరు ప్రాంతాల్లో పూర్తిగా గిరిజనులకు అన్యాయం జరిగిందని అన్నారు. ప్రధానంగా మండలంలోని సర్వేనెంబర్ 138, 314, 49, 853 లో కొంతమంది టిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు భూములను కబ్జా చేశారని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారదారులు మణుగూరు మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని పెట్టుకొని, 1/70, పిఓటి 1/77 ఎల్ టి ఆర్ ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ భూకబ్జాదారులు గత ప్రభుత్వాల్లో దందా నడిపించారన్నారు. దీంతో అమాయక గిరిజనులు బలి అయినారని, కొంతమంది గిరిజన నేతలు ప్రభుత్వాన్ని తమ రాజకీయ పలుకుబడితో కొట్ల రూపాయలు దోచుకున్నారు. ఈ భూములపై మణుగూరు తాసిల్దార్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను గుర్తించి చట్టానికి వ్యతిరేకంగా చట్ట ఉల్లంఘన చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వానికి అప్పచెప్పాలని, లేనియెడల స్థానికంగా ఉన్న పేదలకు, గిరిజనులకు, పేద విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షుడు పడిగ నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కొమరం సైదులు, సాంస్కృతిక కార్యదర్శి మడకం శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు వరుస విజయ్, మట్ట వినోద్, ఇమ్మడి నాగేశ్వరరావు, వీరభద్రం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి

**బి.ఎస్.పి మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు**



**జూలూరుపాడు మార్చి,:2 :** జూలూరుపాడు మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు శనివారం జూలూరుపాడు ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజు మండల ప్రజలు వేల సంఖ్యలో జూలూరుపాడు మండల కేంద్రానికి వారి పనుల నిమిత్తం వస్తుంటారని ముఖ్యంగా వృద్ధులు మహిళలు బ్యాంకులకు ఆఫీసులకు సరుకులు కొనుక్కోవడానికి వస్తుంటారని మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక వారు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలోని సెంటర్లో మెయిన్ రోడ్డు ప్రక్కన రెవిన్యూ పరిధిలో రెండు కుంటల స్థలం ఉన్నదని ఆ స్థలంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి మహిళల బాధలు తీర్చాలని అధికారులను కోరారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించకుంటే ఆమరణ నిరాదీక్ష చేయుటకు వెనుకాడనని తంబర్ల నరసింహారావు అన్నారు.

## రెన్యువల్ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న బ్యాంక్ అధికారులు

**సిపిఎం రాష్ట నాయకులు కాసాని అయిలయ్య**



**జూలూరుపాడు మార్చి,02:** రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న బ్యాంక్ అధికారులు తక్షణమే రెన్యువల్స్ పేరుతో రైతుల్ని ఒత్తిడి చేస్తున్న అధికారులు బ్యాంక్ అధికారుల ఒత్తిడి నిలిపేయాలని లేని పక్షంలో ప్రతిఘటన తప్పదని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గారు అన్నారు. మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులను బ్యాంక్ అధికారులు రెన్యువల్స్ పేరుతో మరియు రెన్యువల్ చేసుకోపోతే జప్తులు చేస్తాం అనే పేరుతో రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నారని బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేసి మరి రుణాలను రెన్యువల్ చేస్తా ఉన్నారని ఆయన అన్నారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వమే రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రుణాన్ని రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తూనే మరోపక్క రైతుల్ని ఒత్తిడి చేసి మరి బ్యాంకు అధికారులు రెన్యువల్ చేయిస్తున్నారని, ఓ పక్క అకాల వర్షాలతో ప్రతి వరి పంటలు దెబ్బతిని మిర్చి తోటలు దెబ్బతిని రైతులె ఇబ్బంది పడుతూ ఉంటే మరోపక్క అసలు భారమై ఒత్తిడిలో ఉన్న రైతులపై బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేసి రెన్యువల్స్ చేయడం రుణాలు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని, తక్షణమే బ్యాంక్ అధికారుల ఒత్తిడి నిలుపుదల చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిఘటన తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ మండల కమిటీ సభ్యులు భానొత్ ఈశ్వర్ శ్రీను గడిదేసి కనక రత్నం రాచపల్లి కోటేశ్వరరావు తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు

## భీమ్ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ స్కూల్, కస్తూరిబా విద్యార్థిని విద్యార్థులకు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ



**వెల్దుర్తి. మార్చ్ 3.** భీమ్ వారియర్స్-వెల్దుర్తి యూత్ తరపున వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా గాంధి పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 150 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎక్జామ్ ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా భీమ్ వారియర్స్ సంఘం అధ్యక్షుడు ముల్కి రవిందర్ గారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర ముఖ్యమనీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలనీ సూచించారు. అంబేద్కర్ గారు కలలు కన్న దిశలో విద్యార్థులు పయనించాలని అన్నారు. ఇకనుండి ప్రతీ సంవత్సరం భీమ్ వారియర్స్ సంఘం తరపున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ సంఘం అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రష్యా ఊహకు అందనంతగా ప్రతిఘటన !

**మాస్కో,మార్చి2:** రెండేళ్లయినా రష్యా అడపాదడపా తన దాడులను ఇంకా కొనసాగిస్‌ఊతనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్దానికి ముగింపు పలికి ప్రజలను స్వేచ్ఛగా బతికించడంలో రష్యా ముందుకు రావడం లేదు. అందుకే ఉక్రెయిన్ కూడా గట్టిగానే జవాబిస్తూ వస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి ఇంత భయంకరంగా ఉంటుందని బహుషా రష్యా కూడా ఊహించి ఉండదు. ఒకటి రెండురోజుల్లో సునాయాసంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవచ్చన్న పుతిన్ అంచనాలు తలకిందులయ్యాయి. రెండేళ్లు దాటినా ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకోలేక పోయింది. రష్యా దాడులకు ధీటుగా ఏడాదిగా ఉక్రెయిన్ ఎదురుదాడి చేస్తూనే ఉంది. తన దేశ అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే రష్యాను గట్టిగా ఢీకొంటోంది. మరోవైపు అమెరికా తదితరదేశాలు కూడా మద్దతును పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్దంతో నష్టపోతున్న దేశాలు కూడా మెల్లగా గొంతువిప్పి రష్యా తీరును ఎండగడుతున్నాయి. రష్యాలో కూడా ఈ యుద్దం పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మరోవైపు రష్యా సైనికులు వేలల్లో మరణిస్తున్నారు. ఈ క్రమంలో మెల్లగా ప్రపంచ దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అలాగే సైనిక సాయం అందించేందుకు ముందుకు వస్తున్నాయి. పరిస్థితులు చేజారుతాయన్న భయంతో ఆయా దేశాలు కొంత వెనకడుగు వేస్తున్నాయి. లేకపోతే ఈ పాటికి ఉక్రెయిన్‌కు మద్దతుగా అనేక దేశాలు యుద్ధరంగంలోకి దిగేవే. అలాగే ఆర్థిక ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా కుదేలవుతోంది. అణుబాంబు బూచి చూపుతున్న పుతిన్ ..ప్రపంచంలో తన ప్రతిభను పూర్తిగా కోల్పోయారు. ఆయా దేశాలు ఇప్పుడు పుతిన్‌ను చూసి ఏవగించుకుంటున్నాయి. పుతిన్ కూడా బహుశా యుద్ధం ఇంత దారుణంగా ఉంటుందని ఊహించి ఉండరు.ఒకటి రెండురోజుల్లో ఉక్రెయిన్ దారికి వస్తుందని కదనరంగంలోకి దిగి ఉంటారు. కాకపోతే అంత ఈజీ కాదని ఇప్పుడు తెలిసి ఉంటుంది. మరోవైపు తమ లక్ష్యం పూర్తయ్యేదాకా సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా ప్రకటించింది. అడపాదడపా దాడులతో భయపెడుతూనే ఉంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా ఉక్రెయిన్ మాత్రం బాగా దెబ్బతింది. దీన్ని పునర్నించుకోవడం ఇప్పట్లో సాధ్యం అయ్యే పనికాదు. తమను ఒంటరి చేయొద్దని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రపంచ దేశాలను ఇప్పటికే వేడుకున్నారు. ఉక్రెయిన్‌కు ఇయు సాయం కావాలని కోరారు. అణు యుద్ధం వచ్చే ప్రమాదముందని, దీనిని ఎదుర్కొనేందుకు అణు దళాలు అప్రమత్తంగా ఉండాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు.

# బిజెపి ఇజ్రాయెల్ వైపు మొగ్గు!

పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య 43 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జరిగిన మారణ హోమం ప్రపంచాన్ని కదిలించింది. ఖతార్, ఈజిప్ట్ వంటి దేశాల చొరవతో నాలుగు రోజుల పాటు విరామం లభించిన యుద్ధానికి, మరో రెండు రోజుల పాటు విరామం పొడిగించారు. 'ఈ విరామం తరువాత బలాన్నంతా ఉపయోగించి పాలస్తీనాలో పదహారేళ్ళ హమాస్ పరిపాలనను అంతమొదిస్తాం' అని ఇజ్రాయెల్ ప్రకటించడంతో చిగురిస్తున్న శాంతి ఆశలపై నీళ్ళు చల్లినట్టయింది. గాజాపై అణుబాంబును ప్రయోగించాలన్న కొందరు ఇజ్రాయెల్ పార్లమెంటు సభ్యుల హెచ్చరికలు కలవరపెడుతున్నాయి. ఈ యుద్ధం వెనుక పశ్చిమ దేశాల పెట్రో దాహం, ఆయుధాల లాభం ఉన్నదనేది బహిరంగమే. తొలి నుంచి పాలస్తీనాకు వెన్నుదన్నుగా ఉన్న భారత ప్రభుత్వం ప్రస్తుతం ఇజ్రాయెల్ వైపు మొగ్గు చూపుతోంది. ఈ పరిణామం ఈ రోజుకీ రోజు కొత్తగా వచ్చింది కాదు. బాబ్రీ మసీదును 1992లో విధ్వంసం చేసినప్పటి నుంచి, దేశంలో మతోన్మాద శక్తులు బలం పుంజుకోవడంతో ఈ మార్పు మొదలైంది.

కారణం లేకుండా హమాస్ దాడి చేయలేదని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుట్టర్ అన్న మాటలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ యుద్ధం ఎక్కడ మొదలైందీ తెలుసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. మక్కా తరువాత అంత పవిత్ర స్థలంగా భావించే జెరూసలెంలోని అల్ఇక్బాల్‌కు అరబ్బులు వెళుతుండగా ఇజ్రాయెల్ సైన్యం వారిని అడ్డుకోవడంతో మర్నాడు హమాస్ ఈ దాడికి పాల్పడడంతో 1200 మంది ఇజ్రాయెల్ దేశస్థులు మృతి చెందారు. ఇజ్రాయెల్ దాడిలో 13,300 మంది పాలస్తీనీయులు మృతి చెందారు. ఇదొక పెను విషాదం. మొదటి ప్రపంచ యుద్ధానంతరం పాలస్తీనా బ్రిటిష్ వారి వశమైంది. ఈ భూభాగాన్ని 1948లో పాలస్తీనా, ఇజ్రాయెల్‌గా విభజించి బ్రిటిష్ వారు వెళ్ళిపోయారు. ఇలా విభజించడాన్ని భారత్ గట్టిగా వ్యతిరేకించింది. ఈ విభజన వల్ల అరబ్బులకు అన్యాయం జరుగుతుందని నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. గాంధీజీ కూడా విభజనను వ్యతిరేకిస్తూ, యూదులు, అరబ్బులు కలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

ఈ వాదనకు భిన్నంగా అంబేద్కర్ యూదులకు ప్రత్యేక దేశంగా ఇజ్రాయెల్ ఏర్పడడాన్ని సమర్థించారు. పాలస్తీనా విమోచనా సంస్థ అధినేత యాసర్ ఆరాఫత్‌ను పాలస్తీనా ప్రజల నిజమైన ప్రతినిధిగా 1975లో నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రకటించారు. పాలస్తీనాను గుర్తించిన భారత దేశం ఆనాటి రాజధాన్ని గాజాలో తన రాయబార కార్యాలయాన్ని తెరిచింది. పాలస్తీనాను గుర్తించిన ముస్లిమేతర దేశాల్లో భారతదేశం తొట్ట తొలి దేశంగా నిలిచిపోయింది. భారత ప్రభుత్వం ఇందిరా గాంధీ అంతర్జాతీయ శాంతి అవార్డును తొలి సారిగా పాలస్తీనా విమోచనా సంస్థ నాయకుడు యాసర్ ఆరాఫత్‌కు ఇచ్చి ఆయన్ని ఘనంగా సత్కరించింది. పాలీస్తీనా ఇజ్రాయెల్ ఘర్షణలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఐక్యరాజ్య సమితిలో భారత్ మొదటి నుంచి సూచిస్తూ వస్తోంది.

ఇజ్రాయెల్‌ను కూడా భారత ప్రభుత్వం 1950లో గుర్తించినప్పటికీ, 1992 వరకు ఆ దేశంతో దౌత్యసంబంధాలు నెరపలేదు. దేశంలో ఎమర్జెన్సీ అనంతరం జనతా పార్టీ ప్రభుత్వం కొలువ దీరాక, జాతీయ అంతర్జాతీయ విధానాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. జనతా పార్టీ ఆవిర్భావం నుంచి అందులో భాగమైపోయిన బిజెపి పూర్వరూపమైన జనసంఘ్ ఒక ప్రబలమైన శక్తిగా బలపడడంతో పాలస్తీనాభారత్ సంబంధాల్లో మార్పు మొదలైంది. బాబ్రీ మసీదు విధ్వంసం తరువాత ముస్లిం వ్యతిరేకతతో పాలస్తీనాకు దూరమవుతున్న భారత ప్రభుత్వం, ఇజ్రాయెల్‌కు దగ్గరవడం మొదలు పెట్టింది. ఇజ్రాయెల్ కూడా ముస్లిం వ్యతిరేకత వున్న దేశాలతో సంబంధ బాంధవ్యాలు పెంచుకోవడం ప్రారంభించింది. గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఖండించడంలో భారత ప్రభుత్వం గొంతు తగ్గించడం కోసం, భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో ఇజ్రాయెల్ భారత దేశానికి పెద్ద ఎత్తున ఆయుధ సహాయం చేసింది. ఇజ్రాయెల్‌ను 2017లో సందర్శించిన తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ గుర్తింపు పొందారు.

నరేంద్ర మోడీ ఇజ్రాయెల్‌కు తన వెంట గుజరాత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీని వెంట బెట్టుకుని వెళ్ళారు. అక్కడి రెండవ అతిపెద్ద ఓడరేవు నిర్వహణ బాధ్యత అదానీకి దక్కింది. ఇప్పటికీ ఆ ఓడరేవు అదానీ నిర్వహణలోనే వుంది. పాకిస్తాన్ తీవ్రవాదులు 2008లో ముంబయి తాజ్ హొటల్ పైన దాడి చేసినప్పుడు మరణించిన 166 మందిలో ఇజ్రాయెల్ దేశస్థులు కూడా ఉన్నారు. ఈ దారుణ సంఘటనకు బాధ్యులుగా భావిస్తున్న లష్కరే తాయిబా అనే పాకిస్తానీ ఉగ్రవాద సంస్థను నిషేధిస్తున్నట్టు పదిహేనేళ్ళ తరువాత ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సాంకేతికంగా, వైజ్ఞానికంగా అభివృద్ధి చెందడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బాగా ఆకర్షించింది. చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో 1999లో ఇజ్రాయెల్ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టారు. ఇజ్రాయెల్‌కు చెందిన బ్రైట్‌హషిత్ కంపెనీకి కోట్ల రూపాయలు చెల్లించి వ్యవసాయాన్ని ఆధునీకరించే బాధ్యతను దానికి అప్పగించారు. దీనికి పెద్ద ఎత్తున ప్రచారం లభించింది. బ్రైట్‌హషిత్ కంపెనీకి ప్రభుత్వం కన్సల్టెన్సీ ఫీజు కింద కోట్ల రూపాయలు చెల్లించింది. కాంట్రాక్టు తీసుకున్న ఈ కంపెనీ కొన్ని రోజులకు ఉడాయించింది. ఇజ్రాయెల్ సేద్యంతో కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, రామకుప్పం, గుడుపల్లి, వి.కోట రైతులు కుప్పకూలిపోయారు. ఇజ్రాయెల్ అనగానే పెగాసిస్ స్పైవేర్ గుర్తుకొస్తుంది.

ఇజ్రాయెల్ కు చెందిన ఎన్.ఎస్.ఓ కంపెనీ ఈ గూఢచర్య వైరస్‌ను తయారు చేసింది. ఈ వైరస్‌ను ఎవరి సెల్‌ఫోన్లలోకైనా పంపిస్తే వారి అనుపానులన్నీ తెలుసుకోవచ్చు. పెగాసెస్ వైరస్ తొలి దశలో భారత్, ఫ్రాన్స్ దేశాల్లో ప్రయోగించినట్టు వెల్లడైంది. ఫ్రాన్స్ ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి, తన పౌరుల వ్యక్తిగత గోప్యత రక్షణ కోసం వెంటనే రంగంలోకి దిగింది.ఫ్రాన్స్‌లో మొరాకోకు చెందిన వ్యక్తి ఆ ప్రభుత్వం పేరుతో ఈ గూఢచర్యానికి పాల్పడినట్టు గుర్తించి, ఆ దేశానికి తన నిరసనను తెలిపింది. ఫ్రాన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం గల మొరాకో వెంటనే నాటి ఇజ్రాయెల్ ప్రధాని నఫ్తాలి బెన్నెత్‌కు ఫోన్ చేసి ఈ గూఢచర్యానికి సమాధానం చెప్పాలని నిలదీసింది. భారత దేశంలో ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు, రచయితల సెల్‌ఫోన్లలోకి పెగాసెస్ వైరస్‌ను పంపినట్టు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ల్యాబ్‌లో నిర్ధారణ జరిగింది. నిజానికి పెగాసెస్ వైరస్‌ను తయారు చేసిన ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ దీన్ని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించదు.

కేవలం సార్వభౌమాధికారం ఉన్న ప్రభుత్వాలకు మాత్రమే అమ్మాలనే నిబంధన పెట్టుకుంది. ఫ్రాన్స్‌లో పెగాసెస్ ద్వారా గూఢచర్యానికి పాల్పడిన మొరాకో వ్యక్తి ఆ ప్రభుత్వం పేరుతో దాన్ని కొని ఉపయోగించాడు. మరి భారత దేశంలో ఈ వైరస్‌ను ఎవరు కొని ఉపయోగించారన్నది ప్రశ్న. ఈ వైరస్‌ను ఉపయోగించారనడానికి ఆధారాలేమిటని ప్రభుత్వం ప్రశ్న వేసింది. దీనిపై ప్రతిపక్షాలు పార్లమెంటులో లేవదీస్తే, చర్చకు ప్రధాని మోడీ అంగీకరించలేదు. పౌరుల వ్యక్తిగత గోప్య త అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఈ హక్కుకు భంగం కలిగించారంటూ సుప్రీం కోర్టులో కుప్పతెప్పలుగా ఫిర్యాదులు వచ్చా యి. దేశంలో 121 మంది సెల్‌ఫోన్లలోకి పెగాసెస్‌ను పంపినట్టు ఫిర్యాదులు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎందుకు విచారించలేదని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. దీని పైన కమిటీ వేసి ప్రభుత్వ అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం కనుక, బైటపెట్టకూడదని కేంద్ర ప్రభుత్వం దాటవేసింది. అసలీ పెగాసెస్‌ను ఉపయోగించారా లేదా అని చెప్పడానికి కూడా భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఆరోపణ రాగానే విచారణ చేసి, మొరాకో ప్రభుత్వానికి నిరసన తెలిపిన ఫ్రెంచి ప్రభుత్వం లాగా భారత ప్రభుత్వం విచారణకు ఎందుకు ఆదేశించలేదు? రాజ్యాంగం కల్పించిన గోప్యత హక్కుకు భంగం కలిగించేలా ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, రచయితలు, మేధావులు మానవ హక్కుల కార్యకర్తల సెల్‌ఫోన్లలోకి ఈ వైరస్‌ను చొప్పించడంలో భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ బంధం పూర్తిగా బలపడిందని స్పష్టమవుతోంది.

మోడీ నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మైనారిటీ వ్యతిరేక చర్యలు చేపడుతోంది. ముస్లింలే ధ్యేయంగా పౌరసత్వ సవరణ చట్టం తేవడం, ఆందోళన చేస్తున్న వారి ఇళ్ళను బుల్డోజర్లతో నేలమట్టం చేయడం, శ్రీరామనవమి సందర్భంగా సంఘ్ పరివార్ శక్తులు శోభాయాత్ర పేరుతో ముస్లింలు నివసించే ప్రాంతాల్లో, వారి మసీదుల వద్ద కత్తులు, కాషాయ జెండాలతో ఊరేగింపులు జరిపి రెచ్చగొట్టడం, అల్లర్లను సృష్టించడం, కశ్మీరుకు స్వయం ప్రతిపత్తిని రద్దు చేయడం, అక్కడ అణచివేతకు పాల్పడడం వంటి చర్యల ద్వారా దేశంలో మైనారిటీ వ్యతిరేకతను పెంచి పోషిస్తోంది.

# ఆమె పోరాటం అద్వితీయం

ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడలలో నడిచిన ధీరవనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుదయం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహస్వప్నం. భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా, అంబేద్కరు వాదిగా, దళిత సంక్షేమకర్తగా. సమాజ సేవకురాలిగా సుపరి చితులు. ఆమే జెట్టి ఈశ్వరీబాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించడానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్య కులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలోచించేది, మదన పడేది. ఉద్యమించకుండా, పోరాడ కుండా, ఆత్మగౌరవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమస్యలు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూమితోపాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్‌పీఐ నాయకత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామస్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణేలోని ఒక సంపన్న కుటుం బానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీబాయి కూతుర్ని తీసుకొని హైదరాబాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయో జనులకు చదువు చెప్తానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు. భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించారు. మెట్రిక్ పాసై పరోప కారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా వృత్తి జీవితం ప్రారంభించారు.. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బుతోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీబాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయు లయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్‌క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్య క్రమాల్లో పని చేశారు. 1951లో హైదరాబాదు – సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచినీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్ల స్థలాలను ఇప్పించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు.

కౌన్సిల రుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు. 1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈశ్వరీబాయి నిజామా బాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడి, షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో టి.ఎస్.సదాలక్ష్మి చేతిలో ఓడిపో యారు. 1967లో జరిగిన ఎన్నికలలో తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి దేవాదాయ శాఖమంత్రిగా పనిచేస్తున్న సదాలక్ష్మిపై విజయం సాధించారు. 1969లో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలిదశలో ఆమె చేసిన కృషి ప్రశంసనీయం. తెలంగాణ ఉద్యమం కోసం సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపించారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి సెపరేట్ తెలంగాణ పోరాట సమితి అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్యపై గెలిచి రెండవ సారి శాసన సభలో అడుగు పెట్టారు. ఆనాటి రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులలో తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, జి. శివయ్యల వరుసలో ఈశ్వరీబాయి కూర్చునే వారు. పది సంవత్సరాల పాటు శాసనసభలో ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమైన పాత్ర వహించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణను దళిత, బహుజన దృక్పథంతో అర్థం చేసుకొని పాలకులను ప్రజా క్షేత్రంలో ప్రశ్నించిన ధీరవనిత ఈశ్వరీబాయి. తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాసమితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయకులు పదవులకు ఆశపడి తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని నిలబెట్టిన నిఖార్సైన తెలంగాణ వాది ఈశ్వరీబాయి. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే తత్వం ఆమె సొంతం. తెలంగాణ అంశంపై సభలో జరిగిన చర్చలలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై గణాంకాలతో వివరించేవారు. ముల్కీ రూల్స్ ఉల్లంఘనను గర్హించారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని సైతం వ్యతిరేకించి శాసనసభ నుండి వాకౌట్ చేసి ఈశ్వరీబాయి సంచలనం సృష్టించారు. పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఉపేక్షించడాన్ని దుయ్యబట్టారు. తెలంగాణలో అమలవుతున్న నిర్బంధం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కాల్పులలో మరణించిన అమరుల గూర్చి, ఆంధ్ర ప్రాంతం వారు తెలంగాణ ప్రాంతానికి చేస్తున్న అన్యాయం గురించి శాసన సభలో ఆమె సింహగర్జన చేశారు. సాంఘిక దురాచారాలైన జోగిని వ్యవస్థకు, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా బొజ్జా తారకం, సౌద కాంతయ్యలతో కలిసి ఆమె అలుపెరుగని పోరాటం చేశారు.ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షురాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకపడిన, బలహీన, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీబాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలేజి నిర్వహించ బడుతున్నాయి. ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో పట్టభద్రురాలను చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజసేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు. ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదులో మరణించారు.

# ఎయిడ్స్‌పై చైతన్యం అవసరం

మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవీ ఇప్పటికీ చాలా దేశాలను వణికి స్తోంది. దీని బారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవీ సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ గురించి తెలుసుకునే, సందేహ నివృత్తి చేసే చిరు ప్రయత్నం ఇది. సంభోగాల వల్ల, ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణహంతక వ్యాధిగా పరిగణించే వారు. కాని శక్తివంతమైన మందులు, ఏయిడ్స్ వల్ల వచ్చే ఋగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించటానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. %ూ×ఱూ% అనేది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫీసియన్సీ సింద్రోంకు పొట్టి పేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్య కారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వై రస్ మనుషలకు మాత్రమే సోకుతుంది. హెచ్ఐవి వైరసు మనుషులలో చేరిన వెంటనే, రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధి గ్రస్తులు జలుబు తదితర అంటు రోగాల బారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్ది ఎయిడ్స్ అహ్వానిత వ్యాధులు రావటం మొదలు పెడ తాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధక శక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరం లోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతు లెవరికీ రావు. జ్వరం, నోటి పూత, చర్మ వ్యాధులు, నీరసం, నీళ్ళ విరేచ నాలు, ఆకలి తగ్గిపోవుట, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం, గ్రంథుల వాపు ( గొంతు క్రిందుగా ), మొదలగునవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవీ బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరు తాకడం ద్వారా హెచ్ఐవీ సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది. కానీ, తాకడం వల్లో, కన్నీళ్లు, చెమట, లాలాజలం, మూత్రం ద్వారానో హెచ్ఐవీ సోకదు. ఒకే గాలిని పీల్చడం ద్వారా, ముద్దులు, కౌగిలింతులు, , కరచాలనంల ద్వారా, ఒకే కంచంలో తినడం ద్వారా, ఒకే షవర్ కింద స్నానం చేయడం ద్వారా, వ్యక్తిగత వస్తువులను పంచు కోవడం ద్వారా, జిమ్‌లో ఒకే పరికరాలు వాడడం ద్వారా, టాయిలెట్ సీటు, డోర్ హ్యాండిళ్లను ముట్టుకోవడం ద్వారా హెచ్ఐవీ సోకదు. హెచ్ఐవీ శరీర ద్రవాల ద్వారా అంటే రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లిపాల ద్వారా వ్యాపిస్తుంది.కేవలం హెచ్ఐవీ సోకిన వారిలోనే ఎయిడ్స్ ఉందని గుర్తించడానికి సాధ్యపడుతుంది. ఆ వైరస్ లేకపోతే, ఎయిడ్స్‌ను గుర్తించడానికి వీలుకాదు. సంప్రదాయ వైద్యం ద్వారా హెచ్ఐవీ నయం కావడం అనేది అది అపోహ మాత్రమే. సంప్రదాయ వైద్యం ద్వారానో, శృంగారం చేసిన వెంటనే స్నానం చేయడం వల్ల హెచ్ఐవీ తగ్గడం అంటూ ఉండదు.ప్రార్థనల ద్వారా కూడా మనసు కుదుట పడుతుందేమో కానీ, వైరస్ పైన శాస్త్రీయంగా ఎలాంటి ప్రభావమూ ఉండదు. ఇతర రకాల శృంగారంతో పోలిస్తే ఓరల్ సెక్స్ ద్వారా రిస్క్ తక్కువే. 10వేల కేసుల్లో నాలుగు కేసుల్లో మాత్రమే హెచ్ఐవీ సోకే అవకాశం ఉందని తేలింది. అయినా ఓరల్ సెక్స్ ద్వారా హెచ్ఐవీ సోకే ప్రమాదమైతే ఉంది. అందుకే వైద్యులు అన్ని రకాల శృంగారానికి కండోమ్స్ ఉపయోగించమని సిఫారసు చేస్తారు. హెచ్ఐవీ రక్తం ద్వారా వ్యాపించి నప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. దానికి కారణాలు...దోమలు కుట్టినప్పుడు అవి రక్తాన్ని పీలుస్తాయి తప్ప విడుదల చేయవు, హెచ్ఐవీ వైరస్ కొద్ది సేపు మాత్రమే వాటి లోపల జీవించ గలుగుతుంది. అందుకే దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు.శృంగారం సమయంలో కండోమ్స్ విఫలమైతే, అంటే చిరిగి పోవడం, జారి పోవడం, లీక్ అవ్వడం లాంటివి జరిగితే హెచ్ఐవీ సోకే ప్రమాదం ఉంది. అందుకే కండోమ్స్ ధరిస్తే సరిపోదు. తప్పక హెచ్ఐవీ పరీక్షలు చేయించుకొని పాజిటివ్ అని తేలితే వెంటనే చికిత్స మొదలు పెట్టాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హెచ్ఐవీ ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవీ సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవీ లక్షణాలు బయట పడకుండానే ఓ మనిషి 10–15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలి వారంలో కనిపించొచ్చు.ఇన్ఫెక్షన్ రోగ నిరోధక శక్తిని తగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయట పడతాయి.సరైన చికిత్స లేకపోతే అది టీబీ, క్రిప్టోకాకల్ మెనింజైటిస్, కేన్సర్లకు కూడా దారితీయొచ్చు. తమకు హెచ్ఐవీ ఉన్న విషయం తెలుసుకొని, సరైన చికిత్స తీసుకుం టున్నవాళ్లు ఆరోగ్య కరంగా ఎక్కువ కాలంపాటు జీవిస్తున్నారు.హెచ్ఐవీ సోకిన 47శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని, రక్త పరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది.అలా వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న వాళ్లు శృంగారం చేసినప్పటికీ ఇతరులకు దాన్ని వ్యాపింప జేయలేరు. ఒకవేళ వాళ్లు చికిత్సను మానేస్తే మళ్లీ హెచ్ఐవీ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప జేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు.

# మహీధర్ రెడ్డి చుట్టు తిరుగుతున్న కందుకూరు రాజకీయం

## మహీధర్ రెడ్డి ప్రయాణం ఎటువైపు వేచి చూస్తున్న ప్రజలు?





**కందుకూరు :** మ్మడి ప్రకాశం జిల్లా కందుకూర్ వైసీపీ ఎమ్మెల్యే మానుగుంట మహేందర్ రెడ్డి చుట్టూ వైసీపీ రాజకీయం నడుస్తుంది. మొన్నటి వరకు కటారి అరవింద వైసీపీ అబ్యార్థి ప్రకటించిన అధిష్టానం ఆమె కందుకూరులో పోటీచేసేందుకు సుముఖంగా లేకపోవడంతో ఆమె స్థానంలో కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను నియోజకవర్గం ఇంచార్జిగా నియమించింది. నియోజకవర్గం మొఖంచూడని అరవింద గెలుపును భుజనావేసుకున్న మహీధర్ రెడ్డి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను వ్యతిరేకించారని సమాచారం.కాని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ప్రకటించడంతో ఆయనకు మహీధర్ రెడ్డి స్వాగతం పలికారు.నిన్నా మొన్నటి వరకు మహీధర్ రెడ్డి పార్టీ మరతాడని టిడిపిలోకి వెళ్తారని ప్రచారం జరిగింది. కాని ఆయన సూధీరగా రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు కావడంవలన పార్టీ మారలేదని తెలుస్తుంది. శనివారం మానుగుంట మహేందర్ రెడ్డి స్వగ్రామము మాచవరంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బీద మస్తాన్ రావు, బుర్ర మధుసూదన్ రావు,మానుగుంట మహేందర్ రెడ్డిని విజయసాయిరెడ్డి కలిసినట్లు సమాచారం

# మూడో రోజు పూర్తయిన మేడారం హుండీల లెక్కింపు

112 హుండీలను లెక్కించిన అధికారులు. మూడో రోజు 3కోట్ల 46 లక్షల 61వేల ఆదాయం.
నగదును బ్యాంక్ వారికి అప్పగించిన దేవాదాయ శాఖ అధికారులు.
ఇప్పటివరకు లెక్కించిన 317 హుండీలలో 9కోట్ల 60లక్షల 36 వేల ఆదాయం.



– అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ టాలీవుడ్ హీరో గోపీచంద్



## భద్రకాళి దేవస్థానం ఈఓ వాహనానికి ప్రమాదం



ద్విచక్ర వాహనం, కారు ఢీ.. పలువురికి గాయాలు

## హనుమకొండ హరిత హెూటల్లో అగ్ని ప్రమాదం...

**హనుమకొండ జిల్లా:** కిచెన్ లో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు...భయభ్రాంతులకు గురైన హెూటల్ ఉద్యోగులు....సమయానికి మంటలు ఆర్పిన సిబ్బంది,తప్పిన పెను ప్రమాదం

# పల్స్ పోలియో డే....




**హనుమకొండ జిల్లా:** రెండు చుక్కలతో అందరం కలియకట్టుగా పోలియోని జయిద్దాం.
5 సంఎఎ లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి.

# బ్యాంకు ఉద్యోగులకు శుభవార్త.. ఇక ఐదు రోజులే పనిదినాలు!



బ్యాంకు ఉద్యోగులకు శుభవార్త.. ఇక ఐదు రోజులే పనిదినాలు!జూన్ నెల నుంచే అమల్లోకి వచ్చే అవకాశంవారానికి రెండు రోజుల సెలవులుతోపాటు వేతన పెంపు కూడా కేంద్రం ఆమోదం తెలపడమే తరువాయి..

## ఆటోనగర్ లోని ఓ సర్వీసింగ్ సెంటర్లో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరూ కూలీలకు తీవ్ర గాయాలు.

**వరంగల్..** లారీ శుభ్రం చేస్తున్న క్రమంలో లారీకి హై టెన్షన్ వైరు తగిలి గాయాలు బాధితులు కరీమాబాద్ కు చెందిన వారిగా గుర్తింపు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక మట్టేవాడ పోలీసులుచికిత్స కోసం బాధితులను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు.

# హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి జిల్లా కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలి**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఇ.వి.వేణుగోపాల్ లను మర్యాదపూర్వకంగా విజ్ఞప్తి చేసిన కూనంనేని న్యాయమూర్తులను శాలువా, బొకేలతో సన్మానించిన ఎమ్మెల్యే**



**దమ్మపేట :** దమ్మపేటలో జూనియర్ సివిల్ జుడిషీయల్ కోర్టు ప్రారంభోత్సవానికి వెళుతున్న క్రమంలో సింగరేణి బంగ్లోస్ గెస్ట్ హౌసులో స్టే ఐన హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ భీమపాక నగేష్, శ్రీ ఖాజా శరత్, శ్రీ ఇ.వి.వేణుగోపాల్ లను శనివారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, బొకేలతో సన్మానించారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలని, పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని, వారి న్యాయపరమైన సమస్యలకోసం వరంగల్ వెళ్లాల్సి వస్తుందని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని కొత్తగూడెం కేంద్రంగా లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులకు తెలిపారు. తన ప్రతిపాదనపై న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించారని కూనంనేన

## ఖమ్మం సుందరయ్య భవన్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన భూ సదస్సు



ఈ సదస్సులో ముఖ్య అతిథిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూలిప్రభుత్వ భూములు పేదలకు పంచాలి ఢిల్లీ రైతు ఉద్యమం కు మద్దతు ఇవ్వాలి ఆహార కోరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు వందల యూనిట్లు దాటితే మొత్తం బిల్లు చెల్లించాలనే నిబంధన సవరించి తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ రెండు వందల యూనిట్లు ఉచితంగా ఇచ్చి రెండు వందల యూనిట్లు పైన ఎన్ని యూనిట్లు ఉంటే అంతవరకు మాత్రమే బిల్లు వసూలు చేయాలి, వినియోగదారులు నుంచి 500 రూపాయలు మాత్రమే తీసుకుని గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలి భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించాలి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలి కోరారు.ఈ సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగించారు

# సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి !

బిజెపి పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమిటో బిజెపి నేతలు చర్చించాలి. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం మానుకోవాలి. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జిఎస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించ డంలో బిజెపి శ్రేణులు పూర్తిగా విఫలం అయ్యాయి. గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు. ఇందులో కిటుకేమిటంటే ...ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా పెంచడం అలవాటు చేసుకున్నారు. దీనినే దొంగదెబ్బతీయడం అంటారు. వేదాలు వల్లిస్తున్న బిజెపి నేతలు ఇలా దొంగదెబ్బ తీయడం అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా..జిఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యల ను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదు. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. సమస్యలను సమస్యలుగా చూడడం బిజెపి అలవాటు చేసుకోవాలి. పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించ కుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి. విభజన సమస్యలు,నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం రాష్ట్రాల పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండగా మారింది. పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు...దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీనీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అందులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయరాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువున ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్దాలకు అడ్డుకట్ట వేయాలి. నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానానికి పూనుకోవాలి. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టును కేంద్రం పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్యమరింత జటిలం అయ్యింది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు.

# బిఆర్ఎస్‌కు, బిజెపిలకు చెక్

## పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా ప్రచారం

**హైదరాబాద్,మార్చి2:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలే అవుతోంది. విపక్ష పార్టీల సవాళ్లను స్వీకరిస్తూనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాల్లో సిఎం రేవంత్ రెడ్డి బృందం నిరంతరంగా కృషి చేస్తోంది. ఆడంబరాలకు పోకుండా, అనవసర ఖర్చులు చేయకుండా ఉన్నంతలో సమస్యలను పరిష్కరించడం ఎలా అన్నదిశగా పయనిస్తోంది. చేపడుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుండడంతో ఇకనేరుగా ప్రజల్లోకి వెళ్లాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్ యోచిస్తున్నారు. ఈ క్రమంలో గడపగడపకూ బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను చేరవేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నేరుగా ప్రజల్లోకి వెళ్లడం ఉత్తమమని భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా ప్రాజెక్టుల అక్రమాలు, గత పాలకుల అవినీతి తదితర అంశాలను జోరుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు చర్చిస్తున్నారు. అలాగే పదేళ్ల బిజెపి పాలనలో జరిగిన నష్టాలను కూడా లెక్కించే పనిలో ఉన్నారు. దీంతోపాటే కాంగ్రెస్ నేతలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే యత్నం కూడా చేయాలన్న సంకల్పంతో ఉన్నారు. ఈ క్రమంలోఅధికార బిర్ఎస్, బీజేపీలకు ధీటుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ నేత పావులు కదుపుతున్నారు. అధికారంలోకి రావడానికి పార్టీకి కలిసొచ్చిన అంశాలను ముందుకు తీసుకుని వెళ్లడం ముఖ్యమని భావిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా అవతరించేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఈ పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో క్యాడర్ ఉన్న కాంగ్రెస్‌లో కదలికను తీసుకువచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో కదలిక తీసుకుని రావాలని సిఎం అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచే ఈ ప్రయత్నం ఉంటుందనీ చెబుతున్నారు. 6న బహిరంగ సభ నిర్వాహించే అవకాశాలు ఉన్నాయి.

# నారాయణస్వామి దేవస్థానములో పూజలు





**చంద్రశేఖరపురం :** మండలంలోని మిట్టపాలెంలో వెలసిన నారాయణ స్వామి దేవస్థానంలో శనివారం దేవస్థానం పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించా రు.మహా శివరాత్రి మహోత్సవములలో భాగంగా ఆలయ వ్యవస్థాపక ఛైర్మెన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ , ఆలయ కార్యనిర్వహణధికారి గిరిరాబు నరసింహా బాబు ఆధ్వర్యంలో శనివారం గణపతి పూజ, కలశస్థాపన, నవగ్రహ మండపారాధాన,గణపతి, మహనారాయణ మూలమంత్ర పంచసూక్త సహిత, మహసుదర్శన హెూమము, మృతికా సంగ్రహ, దీక్షాహెూమములు, పల్లకీ సేవ, గ్రామోత్సవము జరిగినది. ఈ కార్యక్రమమంలో కొమ్మినేని వెంకటరావు, ఉభయదాతలు శ్రీ తులసి సుధాకర్ శ్రేష్టి, శ్రీమతి వెంకట లక్ష్మి సుప్రజ, పోరుమామిళ్ల, భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొనారు.

# ఘనంగా పిడిసిసి బ్యాంక్ దోర్నాల బ్రాంచ్ ప్రారంభోత్సవం





**దోర్నాల :** పెద్ద దోర్నాలలో పిడిసిసి బ్యాంక్ ను ఆ బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి శనివారం ప్రారంభిమాచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ సిబ్బంది రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించరు. రైతులకుసకాలంలోఋణాలు మంజూరుచెయ్యాలనిఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీఈఓ కోటిరెడ్డి, డైరెక్టర్ బాలగురవయ్య, ఏజియం బాల కుమారి, బ్యాంక్ మేనేజర్ సుబ్బయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, సోసైటీ బ్యాంక్ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ బూత్ ను పరిశీలించిన పాపూరు సిఐ



**పామూరు బీ**

మండలోని నర్రమారెళ్ళ గ్రామములో పోలింగ్ బూత్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ శనివారం పరిశీంచడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు కలిపించే విధంగా పోలింగ్ బూత్ ఉండాలన్నారు. అనంతరం ఆ గ్రామస్థులతో మాట్లాడారు. జరిగేఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండ ఉండేందుకు ప్రజలు పోలీసులకు సహకారరించాలని కోరారు. ఈయన వెంట స్థానిక ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# టిడిపి నుంచి వైసీపీలోకి వలసలు



**సంతమాగులూరు:** మండలంలోని గురిజేపల్లి గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు శనివారం ఏల్చూరు ఎంపీటీసీ సభ్యులు ఓరుగంటి కోటిరెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి వైయస్సార్ పార్టీ సమన్వయకర్త హనిమిరెడ్డి సమక్షంలో వైయస్సార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. కొత్త పాత కలయికతో ప్రతి ఒక్కరూ వైయస్సార్ పార్టీ గెలుపుకు కృషి చేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని హనిమిరెడ్డి సూచించారు. వైయస్సార్ పార్టీ సంక్షేమ పథకాలు నచ్చి అందరూ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలియజేశారు.

# రబీ పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శన



**జే పంగులూరు :** 2023 - 24 రబీ కాలానికి సంబంధించి పంట నమోదు, రైతుల ఈకేవైసీ పూర్తి చేసి 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయలలో ముసాయిదా జాబితను పంగులూరు మండలంలోని రేనింగవరం రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు. ఈనెల 5వ తేదీ లోపు పంట నమోదు జాబితాలో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకోనుటకు అవకాశం కల్పించారు. కావున మండలంలోని రైతు సోదరులు రైతు భరోసా సిబ్బందిని కలిసి పంటనమోదు జాబితాలను చూసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈనెల 8వ తేదీన తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలియజేసారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



**బల్లికురవ:** సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం లోని కార్యాలయం నందు అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బల్లికురవ మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల వద్దకి బలంగా తీసుకువెళ్లాలని రవికుమార్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్ద ఎండ గట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయపరంగా ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రవికుమార్ తెలియజేశారు.

# నేల బావిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం



**మార్టూరు:** , మార్టూరులోని లంబాడి తండాకు వెళ్లే రహదారిలో నేల బావి నందు శనివారం గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. నేలబావి నుండి దుర్వాసన వస్తున్నడంతో గొర్రెల కాపరులు బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మార్టూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కనిగిరిలో నీటికోసం జనంఇక్కట్లు

## సబ్ లీడ్ సినిమాలు చూపిస్తున్న పాలక, ప్రతిపక్షాలు ఒక ప్రకటనలో ద్వజమెత్తిన సిపిఎం నాయకులు శేషయ్య



**కనిగిరి :** కనిగిరిలో గత 15 రోజులుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఆగిపోయిందని దానివలన ప్రజలు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపియం పార్టీ జిల్లా నాయకులు పీవి శేషయ్య ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇటు ప్రతిపక్ష పార్టీ నాయకులు వ్యూహం, రాజధాని సినిమాలు ప్రజలకు చూపిస్తూ ఓటర్లకు గాలం వేస్తున్నారే తప్ప ప్రజల సమస్యలు గాలికి వదిలేచరని విమర్శించారు. నీటి సమస్యకు కారణం ప్రధానంగా మున్సిపల్ అధికారులు, పాలకులే నని ఆరోపించారు.గత బిల్లులు రాకపోవడం, ఇకపై బిల్లులు వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో నీటి సరఫరాను కాంట్రాక్టర్లు నిలిపివేశారని పేర్కొన్నారు. ఎవరికైనా అత్యవసరంగ నీళ్లు కావలసి వస్తే ట్యాంకర్ 400 రూపాయలకు కొనుగోలు చెయ్యాల్సి వస్తుందని తెలిపారు.రెక్కడితే గాని డొక్కాడని పేదలకు వందలరూపాయలుపెట్టి నీటిని కొనడం సాధ్యమేనా అని పాలకులను ప్రశ్నించారు.. అధికార,ప్రతిపక్ష పార్టీలు వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవసరమైన వ్యూహాల్లో మునిగిపోయారని దినపత్రికల్లో ఒక పార్టీ నుండి మరో పార్టీకి వలసలు ప్రధాన వార్తలు అయ్యాయి తప్ప ప్రజల ఇబ్బందుల వైపు దృష్టి సారించడం లేదని ద్వాజమెత్తారు .క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ చేపట్టడం తమ బాధ్యతని ప్రజాసంఘాలు గుర్తించకపోవడం దారునమని తెలిపారు.తక్షణమే కనిగిరి పట్టణ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# MRPF రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా షేక్. సాజీద్ నియామకం



**ప్రకాశం జిల్లా :** ప్రకాశం జిల్లా కంభం పట్టణమునకు చెందిన షేక్. సాజిద్ (బి. టెక్, ఎం. బి. ఏ ) ను ముస్లిం రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ఎం ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకుడు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ లో ఎన్నికైన ఆయనను రాష్ట్రము లోని పలువురు ముస్లిం నేతలతో పాటు జిల్లా లోని ముస్లిం సోదరులు, మిత్రులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్. సాజిద్ మాట్లాడుతూ త్వరలో గిద్దలూరు నియోజకవర్గం లో ముస్లిం గర్జన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# గోడపత్రికను ఆవిష్కరించిన తాటిపర్తి



**యర్రగొండపాలెం :** నియోజకవర్గం త్రిపురాంతకం మండల కేంద్రంలో వెలసిన శ్రీబాలత్రిపురసుందరి దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలుచేశారు.ఈ పూజాకార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి తాటిపర్తి చందశేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి వచ్చేభక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండ చూడాలని ఆదేశించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు

# నేడు మండలంలో రాష్ట్ర మంత్రి పర్యటన వివరాలు



**సింగరాయకొండ :** మండలంలో ఉదయం 8 గంటలకు సింగరాయకొండ మండలం ఆర్టీసీ బస్టాండ్ నందు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనేదరు. 9:30 గంటలకు వివాహ వేడుకలలో పాల్గొనేదరు, 10 గంటలకు సింగరాయకొండ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని పంపిణీ కార్యక్రమం, అనంతరం వికలాంగుల ట్రై సైకిల్ పంపిణీ, స్త్రీలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనదరని మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్ రెడ్డి తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాలకి మండల నాయకులు సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వివిధ హెూదాలో ఉన్నటువంటి చైర్మన్లు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది.

# శంఖారావం సభను విజయవంతం చేయాలని పిలుపు : ఎమ్మెల్యే స్వామి, సత్య





**టంగుటూరు :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళ రథసారథి చేప్పట్టిన శంఖారావం సభను విజయవంతం చేయాలని కొండపి శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. ఒంగోలు హైవేపై ఉన్న %×ూజ% ఎదురుగా ఉన్న దామచర్ల వారి కంపెనీ లో శనివారం ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద6 ఎమ్మెల్యే స్వామి ఈ నెల 8న కొండపి నియోజకవర్గ పరిధిలో జరగనున్న శంఖారావం సభ విజయవంతానికి టీడీపీ జేనసేన నేతలు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నారా లోకేష్ విరామం లేకుండా రాష్ట్రం అంతా సుడిగాలి పర్యటనలు చేస్తూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారని, అలానే చంద్రబాబు నాయుడు రా. కదలిరా కార్యక్రమంతో రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపుతున్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో టీడీపీ జేనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయన్నారు. ఎక్కడ చూసినా టీడీపీ జనసేన కూటమి గురించి ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. భవితారాల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ మోసకారి మాటాలు నమ్మి యువత మోసపోయారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు యువగల నిధి ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు టీడీపీ జనసేన ప్రభుత్వం అందిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు తోపాటు ఆరు మండలాల టీడీపీ జనసేన అధ్యక్షులు పాల్గొన్నారు.



# మండలంలో 4,904 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు



**అద్దంకి:** సంతమాగులూరు ప్రాథమిక వైద్యశాల పరిధిలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్య అధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ శనివారం తెలియజేశారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, స్లం ప్రాంతాలతో కలిపి 4,904 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయినట్లు ఆయన చెప్పారు. స్లం ప్రాంతాలలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా మూడు మొబైల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ నిర్మల్ కుమార్ తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు.

# నా జీవితం కరీంనగర్ ప్రజలకే అంకితం



**కరీంనగర్:** కరీంనగర్ అభ్యర్థిగా ప్రకటించినందుకు మోదీకి ధన్యవాదాలుమీరు గర్వప డేలా పోరాటాలు చేసిన కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా కరీంనగర్ నుండి భారీ మెజారిటీ గెలిపించి సత్తా చాటండికేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి చేస్తాకరీంనగర్ ప్రజలు తలెత్తుకు తిరిగేలా పనిచేస్తాజమ్మికుంటలో అడుగుపెట్టగానే ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందికరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా-కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ పేరును జాతీయ నాయకత్వం ప్రకటించిన నేపథ్యంలో బండి సంజయ్ స్పందన...

## కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గా బండి సంజయ్ కుమార్ పేరును మొదటి లిస్టులో ప్రకటించడంపై బిజెపి శ్రేణులసంబరాలు....



**కరీంనగర్:** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాలో బండి సంజయ్ కుమార్ పేరు ప్రకటించడంపై కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు సంబరాలు



నిర్వహించారు. హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ లో జరుగుతున్న ప్రజాహిత యాత్ర లో ఉన్న బండి సంజయ్ కుమార్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ శ్రేణులు తెలంగాణ చౌక్ లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు జమ్మికుంట లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులందరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోయిన్పల్లి ప్రవీణ్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సంపత్ రావు,కటకం లోకేష్, దుర్శెట్టి సంపత్, దూల శ్రీనివాస్, ఎండి ముజీబ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, బొంతల కళ్యాణ్ చంద్ర, యువ క్రాంతి, ఈసంపల్లి మహేష్ , సంతోష్, కుమార్, శ్రీకాంత్, తోట అనిల్, తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**పటాన్ చేరు,**



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామ బోధమయానంద అన్నారు. శనివారం తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గత నెలరోజులుగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ



వికాసా కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాలపై క్షుణంగా వివరించారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. ప్రధానంగా విద్యార్థులలో పోటీతత్వం పెరగాలన్నారు. దాని కారణంగా విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. ప్రధానంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించిన విషయాలను ఆచరణ పెడితే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ, సభ్యులు కవిత, రమణ, రామ్మూర్తి, వాలంటరీ లో షర్మిల తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రకు

# జమ్మికుంట ప్రజల నుండి అనూహ్య స్పందన

**ఎక్కడికి వెళ్లినా**

**బిజెపి మోదికే ఓటు వేస్తామని చెప్తున్నారు**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,**

**ఎంపీ బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా హిత యాత్రకు జమ్మికుంట ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. జమ్మికుంట రూరల్, పట్టణ ప్రాంతాల్లో బండి సంజయ్ కుమార్ యాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయితెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందిఈనెల 4, 5 తేదీల్లో ప్రధానమంత్రి సభలో పాల్గొనేందుకు వెళుతున్నా...ఈనెల 8, 9 తేదీల్లో శివరాత్రి సందర్భంగా ప్రజాహిత యాత్రకు విరామంఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందితెల్ల రేషన్ కార్డు ఉన్నా...రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నరు90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే... 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయంప్రతినెలా ఉద్యోగులకు జీతాలివ్వకుంటే వాళ్లతో కలిసి



సర్కార్ ను నిలదీస్తూనే ఉంటాం

కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నయ్కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేకపోతోంది

హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయంరాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందో ఇదే నిదర్శనంగత బీఆర్ఎస్ సర్కార్ కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదుఇకనైనా కేంద్రాన్ని, మోదీని తిట్టడం



మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలిగత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారుతెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉంది10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులిచ్చిందికేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుందిభూదాన్ భూముల పేరుతో బోయినిపల్లి వినోద్ కుమార్ కుటుంబ అక్రమాలు నిజంగతంలో నేను ఈ అంశంపై ఆరోపణలు చేసిన మాట నిజంఆంధ్రజ్యోతి కథనంపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందేరాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందివిచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ పట్టిస్తున్నారు.

# పార్లమెంట్ లో దళిత, ముస్లింల, పీడిత ప్రజల గొంతుక ఎంఐఎం పార్టీ

**పాలకులు ఎవరైనా నిగ్గదీసి ప్రశ్నించి బాధితుల పక్షాన పోరాడేది బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ**

**ఘనంగా ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్ మార్చి 2:-** ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారీష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ




విస్తరించిందన్నారు. మహానియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పోరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితుల కు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారూ కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్లో లక్షలాది మెజారిటీతో మరోసారి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గెలిపించేందుకు, దళిత, బలహీన వర్గాలు, ముస్లింలు ఒక్కటై, ఎంఐఎంను ఆదరించి అక్కున చేర్చుకొని అండగా నిలవాలని కోరారు. అనంతరం పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్, నాయకులు అలిబాబా, అజర్, ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్, షకిలుద్దీన్, సలీం, ఎజాజ్ ఖురేషి, హాజీ బాబా, షాకిర్ నహ్దీ, అయూబ్ బాజమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి స్థాపనలో

# విఫలమవుతున్న ఐరాస

రెండవ ప్రపంచ యుద్ధం (1939 - 45) నేపథ్యంలో 1945లో సంక్షోభాల నివారణ ఉద్దేశంతో ఏర్పడిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) పలు దేశాల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు, యుద్ధ వాతావరణం, ప్రత్యక్ష యుద్ధాలను నిలువరించడంలో విఫలం అవుతున్నట్లు గత చరిత్ర రుజువు చేస్తున్నది. 1914 - 19 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాల ఉమ్మడి వేదికగా యుద్ధాల నివారణ ఉద్దేశంతో "లీగ్ ఆఫ్ నేషన్స్" అనబడే సంస్థ ఏర్పడింది. ఈ సంస్థ కూడా రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేకపోవడంతో 1945లో పెద్ద ఎత్తున ఐరాస అనబడే పటిష్ట సంస్థ ఏర్పడి నేటికీ కొనసాగుతున్నది. ఐరాస ప్రయాణంలో ఎదుర్కొంటున్న పరిమితులు, సమకాలీన సంఘర్షణల నేపథ్యంలో పెద్దన్న పాత్ర పోషిస్తూ సంక్షోభాలను నిలువరించడంలో ఒకటికి పది సార్లు విఫలం కావడం, కాగితాల వరకు మాత్రమే పరిమితం కావడం విచారకరం.

**యుద్ధాల ముగింపులో ఐరాస ప్రేక్షక పాత్ర:**

2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన గత రెండేళ్లుగా కొనసాగుతున్న భీకర ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ముంగింపేలేని నిప్పుల కొలిమి వలె కాలుతూ ఉన్నది. ఈ భీకర యుద్ధంలో ఇరుపక్షాల నుంచి 1.3 లక్షల ప్రాణాలు కోల్పోవడం, 4 లక్షల వరకు గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి ముగింపు పలకడానికి 23 ఫిబ్రవరి 2023న నిర్వహించిన అత్యవసర ఐరాస సర్వసభ్య సమావేశంలో యుద్ధాన్ని వెంటనే బేషరతుగా ఆపాలని 141 దేశాలు కోరగా, 07 దేశాలు వ్యతిరేకించగా, 32 దేశాలు ఓటింగులో పాల్గొనలేదు. మెజారిటీ సభ్యులు యుద్ధం ఆపాలంటూ రష్యాను కోరినప్పటికీ ఐరాస తీర్మానం ఏ విధమైన ప్రభావాన్ని చూపలేదు. 07 అక్టోబర్ 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ - హమాస్ యుద్ధం కూడా గత నాలుగు మాసాలకు పైగా కొనసాగడం, పాలస్తీనా ప్రాంతాలు నేల మట్టం కావడం, పిల్లలు సహితం ప్రాణాలను కోల్పోవడం, ఆవాస ప్రాంతాల్లో కూడా దాడులు జరగడంతో 29,000 వరకు పాలస్తీనీయన్లు, 1,410 ఇజ్రాయిలీల ప్రాణాలు గాల్లో కలవడం ఐరాసతో పాటు మానవాళి కూడా మౌనంగా చూస్తూనే ఉన్నది.

**అడ్డుపడుతున్న ఐరాస భద్రతా మండలి వీటో పవర్:**

ఐరాస భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్) సభ్య దేశాలకు వీటో పవర్ ఉండడం, శాశ్వత సభ్యుల మధ్య విభేదాలు నెలకొని ఉండడంతో ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి చరమ గీతం పాడడంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో ఐరాస విఫలం అవుతున్నది. బలమైన దేశాలు భద్రతా మండలిలో సభ్యులు కావడం, ఆ సభ్యులకు వీటో పవర్ ఉండడంతో ఎవరి దారిలో వారు నడవడంతో సంక్షోభాల పరిష్కారం ఎండమావిగా తోస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో ఐరాస ప్రేక్షక పాత్రను వహించడం, పీస్ కీపింగ్ మిషన్స్ పంపడానికి మాత్రమే పరిమితం కావడంతో యుద్ధాలకు ముగింపు కనిపించడం లేదు. ప్రపంచ శాంతి భద్రతలను కాపాడడానికి ఐరాస భద్రతా మండలిలో సభ్యత్వం ఉన్న 5 దేశాల నిర్ణయాలు మాత్రమే పరిష్కారానికి అర్హత కలిగి ఉండడంతో మిగిలిన 190 సభ్య దేశాల అభిప్రాయాలకు విలువ లేకుండా పోతున్నది. ఐరాస భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాల చేతుల్లో నిర్ణయాలు ఉండడం, ఐదు సభ్య దేశాలు ఏకాభిప్రాయాలకు రాకపోవడంతో ఐరాస ఏర్పాటు ఉద్దేశాలు నీరుగారి పోతున్నాయి.

**ఐరాస భద్రతా మండలిని విస్తరించలేమా !**

భద్రతా మండలిని విస్తరించి భారత్ లాంటి మరి కొన్ని దేశాలను భద్రతా మండలిలోకి శాశ్వత సభ్యులుగా తీసుకోవడం, వీటో పవర్ సూత్రాన్ని తొలగించి మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను విధిగా అమలు పరచడం, భద్రతా మండలి సభ్యత్వాలను కాలపరిమితులతో మార్చడం, పీస్ కీపింగ్ మిషన్స్ స్వతంత్రంగా పని చేయడం, దౌత్య పరిష్కారాలను వెతకడం లాంటి సంస్కరణలు తీసుకుంటేనే ఐరాస నిర్ణయాలకు విలువ ఉంటుంది, ప్రపంచ శాంతి నీడ భూగోళ మానవాళిని సంరక్షిస్తుంది.

ఐరాస ఉద్దేశాలు ఆదర్శప్రాయంగా ఉన్నప్పటికీ వాటి అమలుకు నియమనిబంధనల సంకెళ్లు పడడంతో యుద్ధాలను నిలువరించడంలో ఐరాస ప్రేక్షక పాత్రగా మిగిలి పోవడం విచారకరం, ఆక్షేపణీయం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

9949700037